నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
బుధవారం 16 ఆగస్టు 2023







పేదరిక నిర్మూలనే లక్ష్యం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్
- వికారాబాద్ కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన వినోద్‌కుమార్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్ అన్నారు. వికారాబాద్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం అవరణలో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వినోద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, వికారాబాద్, పరిగి, చేవెళ్ల శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్వర్‌రెడ్డి, కాలే యాదయ్య జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. యాసంగి పంటలకు జిల్లాలో 8 వందల 82 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్టు తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ 4640 మంది రైతుల కుటుంబాలకు రూ.232 కోట్ల బీమా పరిహారాన్ని అందించిందని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకం ద్వారా జిల్లాలో మొదటి విడతగా రూ.93 కోట్ల సబ్సిడీతో 10477 మంది లబ్దిదారులకు గొర్రెల పంపిణీ చేసినట్టు తెలిపారు. రెండవ విడతలో 200 మందికి పంపిణీ చేశామన్నారు. 5022 మంది మత్స్యకారుల ఉపాధి కల్పనకు చేప పిల్లలను, రొయ్యలను ఉచితంగా పంపిణీ చేసినట్టు తెలిపారు. జిల్లాలో కల్యాణలక్ష్మి ద్వారా ఇప్పటివరకు 29,941 మంది లబ్దిదారులకు రూ.347 కోట్ల 32 లక్షలు, అదేవిధంగా షాది ముబారక్ కింద 6498 మందికి రూ. 75 కోట్ల 38 లక్షలు అందించినట్టు తెలిపారు. దళిత బంధు ద్వారా జిల్లాలో 358 మంది లబ్దిదారులకు రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసినట్టు వివరించారు. కుల వృత్తులను ఆదుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్నత పాఠశాల స్థాయి నుండి కళాశాల వరకు 30 గురుకుల పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. 42,663 మందికి కేసీఆర్ కిట్లు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా 13,330 మందికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు అందజేశామన్నారు. జిల్లాలో కోటీ 50 లక్షల రూపాయల వ్యయంతో డయాగ్నస్టిక్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా 490 కోట్ల రూపాయల అంచనాతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, ట్యాంకులను ఏర్పాటు చేసి గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. జిల్లాలో నేరాలు అరికట్టేందుకు ముందస్తు చర్యలో భాగంగా ముఖ్యమైన ప్రాంతాల్లో కమ్యూనిటీ పోలీసింగ్, నేను సైతం కార్యక్రమం ద్వారా 512 సీసీటీవీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సేర్ప్ ద్వారా 321 స్వయం సహాయ సంఘాలకు 21 కోట్ల 17 లక్షల రూపాయలను బ్యాంకు లింకేజీ ద్వారా అదే విధంగా స్త్రీ నిధి ద్వారా 286 సమాఖ్య సభ్యులకు నాలుకోట్ల 60 లక్షల రూపాయలను చెక్కులను అందజేశారు. మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల 123 మంది మహిళలకు 10 కోట్ల 43 లక్షల ఋణాలు, ప్రధానమంత్రి స్వనిధి కార్యక్రమం కింద 2561 మందికి వీధి వ్యాపారులకు 5 కోట్ల 42 లక్షల రూపాయల రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, డీఆర్డీఏ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ, మైనార్టీ, గిరిజన, అటవీ, మిషన్ భగీరథ, స్త్రీ, సంక్షేమ, అగ్ని మాపక శాఖల ఆధ్వర్యంలో శకటాలను, ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన 236 మంది ప్రభుత్వ ఉద్యోగులకు అతిథుల చేతుల మీదుగా పత్రాలను అందజేశారు.









ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు

- రంగారెడ్డి కలెక్టరేట్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. వజ్రోత్సవాల ముగింపు వేళ జరుపుకుంటున్న సంబురాలు కావడంతో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతినివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలోచదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను, మెరుగైన వసతులను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. 'మనఊరు - మన బడి' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 464 ప్రభుత్వ పాఠశాలలు ఎంపిక కాగా, 448 పాఠశాలలకు 97 కోట్ల88 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మౌలిక వసతుల కల్పనకు అనుమతులు ఇచ్చామన్నారు. ఇప్పటివరకు 54 పాఠశాలలో పనులు పూర్తయి ప్రారంభించామన్నారు. 410 పాఠశాలలో నిర్మాణ పనులు చివరి దశలోఉన్నాయి. జిల్లాలో లక్ష 63 వేల 251 మంది విద్యార్థులకు మొత్తం రూ.10 కోట్ల 41 లక్షల వ్యయంతో రెండు జతలదుస్తులు పంపిణీ చేశామన్నారు. 2 లక్షల 71 వేల 718 పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, 7 లక్షల 96 వేల 784 నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు.

జిల్లాలో అలిమ్కో సంస్థ సహకారంతో 255 విద్యార్థులను వికలాంగ బాల బాలికలుగా గుర్తించి రూ.17 లక్షల 80 వేల 380 ఉపకరణాలను ప్రాథమికోన్నత పాఠశాల, మీర్ పెట్ లో పంపిణీ చేశామని వివరించారు.

రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య రంగంలో సంతృప్తికరమైన ప్రగతి సాధించింది. జిల్లా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు సంతృప్తికరంగా, అత్యుత్తమ వైద్య సేవలు అందించే స్థాయికి చేరిందన్నారు.

మాత శిశు ప్రసూతి ఆరోగ్య సేవలకై ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్ పథకం ద్వారా ఇప్పటి వరకు 43 వేల 257 మందికి కేసీఆర్ కిట్ అందజేశామన్నారు. నూతనంగా ప్రవేశ పెట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 3 వేల 320 అర్హులైన గర్భిణులకు అందజేశామన్నారు. జిల్లాలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8 లక్షల 84 వేల మందికి కంటి పరీక్షలు చేసి 2 లక్షల 6 వేల మందికి అద్దాలను అందచేశామన్నారు. తెలంగాణ టీ-డయాగ్నొస్టిక్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 5 టీ- డయాగ్నొస్టిక్స్ సెంటర్ల ద్వారా 134 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశామన్నారు.

రైతులు బ్యాంకుల ద్వారా తీసుకున్న పంట రుణాలు వారికి భారం కాకూడదన్న ఉద్దేశంతో ఒక రైతు కుటుంబానికి లక్ష రూపాయల వరకు ప్రభుత్వం మాఫీ చేస్తున్నది. జిల్లాలో మొదటి విడుతగా రూ. 25 వేల లోపు ఉన్న 10 వేల 940 మంది రైతులకు రూ. 16 కోట్ల 73 లక్షలు రుణమాఫీ చేశామన్నారు. రెండవ విడుతలో 50 వేల లోపు ఉన్న 24 వేల 13 మంది రైతులకు రూ.82 కోట్ల 49 లక్షలు రుణ మాఫీ చేశామన్నారు. ఇప్పటి వరకు 9 వేల 579 మంది రైతులకు మొత్తం రూ.31 కోట్ల 14 లక్షల పంట రుణాలను మాఫీ చేశామన్నారు. జిల్లాలో జిఓ 58 కింద 19 వేల 661 దరఖాస్తులు రాగా అందులో అర్హత గల 4 వేల 552 దరఖాస్తులను పరిశీలించి ఇప్పటివరకు 2 వేల 681 లబ్ధిదారులకు పట్టాలు అందచేశామన్నారు.

జిఓ 59 కింద 13 వేల 231 దరఖాస్తులు రాగా అర్హత గల 3 వేల 871 దరఖాస్తులను పరిశీలించి ఇప్పటి వరకు 3 వేల751 మందికి పట్టాలు ఇచ్చామన్నారు. 15 ఏండ్లుగా ఎల్బీనగర్, రాజేంద్రనగర్ నియోజకవర్గా లపరిధిలో అపరిష్కతంగా ఉన్న ఇండ్ల నిర్మాణ క్రమబద్ధీకరణ సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ 118 ద్వారా శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. అనంతరం ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. వేడుకలను పురస్కరించుకుని 13 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ఉత్తర్వులు అందజేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏవిఎస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ దివరన్ ఫణి, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏఓ ప్రమీల రాణి, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నవతెలంగాణ-శంషాబాద్

భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శంషాబాద్ మండలంలో మంగళవారం కన్నుల పండుగగా జరిగాయి. శంషాబాద్ తహసీల్దార్ కొప్పెర నాగమణి తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్, వైస్ ఎంపీపీ నీలం మోహన్, ఎంపీడీవో వసంతలక్ష్మి, ఎంపీఓ ఉషా కిరణ్ సూపరింటెండెంట్ ప్రతిభ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు. శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ కే సుష్మ మహేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భోగేశ్వర్లు, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇన్ఫాంట్ స్కూల్లో

శంషాబాద్‌లోని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో పాఠశాలహెచ్‌ఎం తుమ్మ బాల, పవన్, ఆరోగ్య రెడ్డి, థామస్ పాల్గొన్నారు.

కౌన్సిలర్ జహంగీర్‌ఖాన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. వేడుకల సందర్భంగా పెద్దలను సన్మానించారు. జాతీయ ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రఫీ, తదితరులు పాల్గొన్నారు.





గచ్చిబాయి తండాలో..

మండల పరిధిలోని గచ్చిబాయి తండా ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నీలం మోహన్, సర్పంచ్ తుల్చానాయక్, ఉపసర్పంచ్ ఆంజనేయులు హెచ్‌ఎం రాములునాయక్, టీచర్ యాదయ్య, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో..

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఎయిర్‌పోర్టు సీఈవో జెండా ఆవిష్కరించారు. వివిధ భద్రత బలగాలు తమ ప్రదర్శనలు నిర్వహించాయి. చిన్మయ విద్యాలయ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ కె.నారాయణరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రామచందర్‌రావు, సీఐలు ఆర్.శ్రీనివాస్, శ్రీధర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగళూర్ గేట్ వద్ద గల శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ పి.రాజు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ కి చెందిన చింటకుంట గౌతమ్ (16) శ్రీచైతన్య జూనియర్ కాలేజీ ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తోటి విద్యార్థులతో చదువులో పోటీతత్వం ఎక్కువ కావడంతో మానసిక ఒత్తిడికి గురి అయ్యాడు. దీంతో సోమవారం రాత్రి తన గదిలో బెడ్ షీట్‌తో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల పత్రిక నవతెలంగాణ

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-మియాపూర్

ప్రజల పత్రిక నవతెలంగాణ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నవతెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ రంగారెడ్డి ప్రత్యేక సంచికను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల పత్రికగా నవతెలంగాణ దినదిన అభివృద్ధి చెందిందన్నారు. నవతెలంగాణ పత్రికల్లో ప్రజల సమస్యలు ప్రభుత్వానికి ఎత్తిచూపుతూ ప్రజల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నవతెలం గాణకు ఎనిమిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుంట్ల శ్రీనివాస్‌యాదవ్, హఫీజ్‌పేట డివిజన్ అధ్య క్షులు గౌతమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, గణేష్‌నగర్, ఆప్కో కాలనీ, బుద్వేల్, నేతాజీనగర్, ఆదిత్య టాలెంట్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలితంగా సాధించుకున్న మన స్వాతంత్రం సాధించుకున్నామని అన్నారు. నాటి త్యాగమూర్తులు ఆదర్శంగా తీసు కొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్, ధర్మారెడ్డి, మహేష్, వెంకటేష్, సాయి మాలిక్, జయప్రకాష్, నిరంజన్, రఘు ముదిరాజ్, సూర్యం. తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

రాజేంద్రనగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుద్వేల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామ్మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు పూర్తయిన ఇంకా కార్మిక తమ సమస్యల మీద పోరాడుతూనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరూ ఐక్యమత్యంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ మేనేజర్ చరణ్, సీఐటీయూ రాజేందర్ మండల కన్వీనర్ రుద్రకుమార్, స్వామి, రాజు, మన్యం, రంగస్వామి, యాదయ్య, రాజకుమార్ పాల్గొన్నారు.

ఉప్పరపల్లి కోర్టులో..

రాజేంద్రనగర్‌లోని ఉప్పరపల్లి కోర్టులో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో న్యాయమూర్తులు నీలిమ, రాజ్‌కిరణ్, కాజా నజీరుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ కృష్ణగౌడ్ పాల్గొన్నారు.



గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా వేడుకలు



నవతెలంగాణ-మియాపూర్

గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజ్ఞాన కేంద్రం సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సర్వే ఆఫ్ ఇండియా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ హాజరై మాట్లాడారు.. మాట్లాడుతూ దేశంలోని యువత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న అమర వీరుల కలను సహకారం చేయడం కోసం చేయాలని ఆయన తెలిపారు. తమ ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి నేడు దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని, దేశ అభివృద్ధిలో యువత ముందుండి సాగాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం సిబ్బంది సాంబశివరావు, రవి, అనిల్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

సాలిటర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎండి ముర్తుజా అలీ



నవతెలంగాణ-రాజేంద్రనగర్

సాలిటర్ గ్లోబల్ స్కూల్లో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్ బ్రాంచ్‌లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడు కల్లో ఎండీ ముర్తుజా అలీ ముఖ్యఅ తిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశం వివిధ రంగాల్లో అద్భుతంగా రాణిస్తుందని ఆయన తెలిపారు. ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల మీద ఉందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పూర్తిగా ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ తప్పనిసరి అన్నారు. ప్రతీ విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే వరకూ కఠోర శ్రమ చే యాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషం గా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కాటేదాన్, కిషన్‌బాగ్ స్కూళ్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. స్కూల్ డీన్ ప్ర మోద్, ప్రిన్సిపాల్ రిజ్వానా, ప్రసన్న, మమత, శివ,





అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని క్రాంతి విద్యాలయం పాఠశాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు మహనీయుల వేషధరణాల్లో గ్రామస్తులను, తోటి విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయులను అలరించారు. విద్యార్థులు దోమ గ్రామంలోనీ ప్రధాన విధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
వికారాబాద్
బుధవారం 16 ఆగస్టు 2023



స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థులు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ శ్రీవిద్య టెక్నో స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమరయోధుల వేషధారణలో విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు.

విద్యుత్ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు



నవతెలంగాణ-కొడంగల్

విద్యుత్‌శాఖ జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా జేఎల్‌ఎం గోపాల్, జేఎల్‌ఎం ఉదయ్ కుమార్, వెంకటయ్య జేఎల్‌ఎం, రఘువీర్ జైఎల్‌ఎం, లక్ష్మయ్య అస్టిస్టియన్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సూపరింటిండెంట్ ఇంజనీర్ జయరాజు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. బొంరాస్ పేట్ మండలంలో వర్షాల కారణంగా కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కుంటలో దిగి నీటిలో ఈదుతూ ప్రాణాలకు తెగించి కరెంటు స్తంభం ఎక్కి కరెంటును వర్షంలోనే పునరుద్ధరించిన వీరికి జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసిస్తూ ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా జేఎల్‌ఎంలు మాట్లాడుతూ జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రశంసా పత్రం అందుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.పురుషోత్తం



నవతెలంగాణ-దోమ

మండలంలోని రైతులకు రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.పురుషోత్తం అన్నారు. మంగళవారం మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలున్న రైతులు తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలు రెవిన్యూ అధికారులకు, సిబ్బంది సహకరించాలని కోరారు.

జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎస్సై రమేష్ కుమార్



నవతెలంగాణ-కొడంగల్

జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన ఎన్నికైన దౌల్తాబాద్ మండల ఎస్సై రమేష్ కుమార్‌కు మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన రమేష్ కుమార్‌కు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన ఎస్సై రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపిక కావడానికి సహకరించిన ప్రతి ఒకరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు తనకు జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం, అవార్డు అందించారన్నారు.

మర్పల్లి తహసీల్దార్‌గా డి.గణేష్



నవతెలంగాణ-మర్పల్లి

మండల రెవెన్యూ తహసీల్దార్‌గా డి.గణేష్ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. యాదగిరి జిల్లా వలికొండ మండల తహసీల్దార్‌గా పనిచేసిన గణేష్ బదిలీపై మర్పల్లి మండలానికి వచ్చారు. కార్యాలయంలో అందుబా టులో ఉండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సిబ్బంది ఉన్నారు.

జిల్లా ఉత్తమ ఉద్యోగిగా డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్

నవతెలంగాణ-కొడంగల్

జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన కొడంగల్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్‌కు మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్‌కు కలెక్టర్ నారాయణరెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపిక కావడానికి సహకరించిన ప్రతి ఒకరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైగా ఎంపికైన సుజిత్ కుమార్‌కు కేవీపీఎస్ నాయకులు అభినందనలు



నవతెలంగాణ-మర్పల్లి

ఇటీవల విడుదలైన ఎస్సై ఫలితాలలో విజయం సాధించిన మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సుజిత్ కుమార్‌ను మంగళవారం కేవీపీస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సోమారపు రవి కేవీపీస్ నాయకులు సీఐ ఆఫీస్‌లో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.



మండల ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా కృష్ణారావు ఉత్తమ సేవలందించినందుకుగాను జిల్లా ఉత్తమ అవార్డును కేంద్రంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ సునీతా మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రసంసా పత్రాలను మంగళవారం అందుకున్నారు.

నవతెలంగాణ-మర్పల్లి

ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ



నవతెలంగాణ-పరిగి

ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. 76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15నుండి తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి ఎదుట సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా ఆయన వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్ట్ ఏఎన్ఎమ్స్ 180 మంది పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని,వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి వెంటనే సమ్మె ఒప్పందాలు పరిష్కారం చేయాలి లేనిచో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రజియా, గౌరీ, చంద్రకళ, పుష్ప, స్వర్ణలత, సలీమా, జంగమ్మ, శ్రీలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'జనాభా దామాషా ప్రకారం దళిత బంధు కేటాయించాలి'



నవతెలంగాణ-కొడంగల్

తెలంగాణ మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఏం.వెంకటేశం మంగళవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గంలోని దళితబంధులో మాలలకు దళితబంధు ఇవ్వాలని, నియోజకవర్గ కేంద్రంలో మాలల సంక్షేమ భవనం నిర్మించాలని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధులో కొడంగల్ నియోజకవర్గంలోని మాలలకు సముచిత స్థానం కల్పించాలన్ని కోరారు. దళితబంధు మొదటి విడతలో భాగంగా చాలా తక్కువ యూనిట్లు మాలలకు కేటాయించారని తెలిపారు. రెండో విడతలో జనాభా దామాషా ప్రకారం ప్రతి గ్రామంలో 2,3 యూనిట్లు కేటాయించాలని కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో మాలల సంక్షేమ భవనానికి 1000 గజాల స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రం అందించారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పవన్ కుమార్, ఎం.కృష్ణంరాజు, ఎం. యాదయ్య ఏం వెంకటయ్య, తదితరులున్నారు.

మర్పల్లి మండలంలో ఘనంగా జెండా పండుగ









నవతెలంగాణ-మర్పల్లి

మండలంలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాలు ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ డి గణేష్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ రమేష్, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏవో వసంత, మార్కెట్ కార్యాలయం ఎదుట చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, సహకార సంఘం కార్యాలయం ఎదుట చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, మర్పల్లి సర్పంచ్ మహముదాబి, కోట్ మర్పల్లి సర్పంచు విజయలక్ష్మి రాచయ్య, పెద్దాపూర్ సర్పంచ్ ఉమారాణి రెడ్డి, బిల్కల్ సర్పంచ్ శ్రీనివాస్, పట్లూర్ సర్పంచ్ ఇందిరా అశోక్, తదితర సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట, పాఠశాలల ఎదుట ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల అధ్యక్షులు, అంగన్‌వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఎగురవేశారు.



కోట్‌పల్లి మండలంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు





నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్‌లో వివిధ కార్యాలయాలతో పాటు బార్వాద్, కరీంపూర్, మోత్కుపల్లి, రాంపూర్, ఇందోల్, ఓగులాపూర్, నాగ్‌సన్‌పల్లి, ఎన్నారం, జిన్నారం, తదితర గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆశా జ్యోతి, ఎస్సై స్రవంతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుందరి అనిల్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సర్పంచులు సావిత్రి దశరథ గౌడ్ రాంచందర్, నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ సంగారెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు పార్టీ నాయకులు అధికారులు తదితరులున్నారు.





పెద్దేముల్ మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పెద్దేముల్

మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ అనురాధ రమేష్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జనరల్ జెండా ఆవిష్కరణ జడ్పీటీసీ ధారా సింగ్, విద్యా వనరుల కేంద్రం ముందు ఎంపీడీవో లక్ష్మయ్య, డ్వాక్రా భవనం ఎదుట ఏపీవో బాలయ్య, పెద్దేముల్ సొసైటీ కార్యాలయం ముందు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నర్సింలు, పశు వైద్య భవనం ముందు డాక్టర్ వెంకట్ రాజు, విద్యుత్ కార్యా లయం ఎదుట సబ్ ఇంజనీరింగ్ పావని, తపాల కార్యా లయం సబ్ పోస్ట్ మేనేజర్ కార్తీక్, చర్చ్ వద్ద మామిళ్ల వెంకట్, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ కాశీనాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చి బా బు, గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ విజయమ్మ, మహిళా భవనం ముందు శోభరాణి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శాంతప్ప, బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ సీసీపీఎస్ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు నరసింహ, స్వామి వివేకానంద పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ జయంతి, శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాల ఆ వరణలో ప్రిన్సిపల్ శివానందం, గ్రంథాలయం కార్యాలయం ముందు గ్రంథ పాలకుడు కష్ణ,స్వామి వివేకానంద విగ్రహం వద్ద అధ్యక్షులు గోపాలకృష్ణ, ఏబీవీపీ ఆధ్వర్యంలో శివప్రసాద్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గోపి, అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యక్షులు బాల్‌రాజ్, ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఉపాధ్యక్షులు శేఖర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద కోళ్ల గోపాల్, బ్యాంక్ ఆఫ్ బరోడా కార్యాలయం ముందు మేనేజర్ శ్రీనివాస్, తెలంగాణ బ్యాంకు వద్ద మేనేజర్ సాయికుమార్, గాంధీ విగ్రహం వద్ద పెండ్యాల వెంకటేశ జెండాను ఎగరవేశారు. సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు. వివిధ యువ జన సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు.

మహనీయుల త్యాగాలు మరవలేనివి





- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తాండూరు

మహనీయుల త్యాగాలు మరిచిపోలేనిదని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణ కేంద్రంలో మంగళవారం 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన గౌరవ వందనం స్వీకరించి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను చూసి అనంతరం వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ. .రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిదారన్నారు. తాండూరు పట్టణంలోని ప్రధాన రోడ్లను విస్తరించి అభివృద్ధి చేశానన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ జెండాను ఎమ్మెల్యే, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శేఖర్ గౌడ్, తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ రాజేందర్ రెడ్డి, రూరల్ పోలీస్ స్టేషన్లో సీఐ రాంబాబు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, పట్టణ అధ్యక్షుడు నాయూం అఫూ, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్‌చారి, కౌన్సిలర్లు మంకల్ రాఘవేందర్, వెంకటయ్య గౌడ్, ముక్తార్ నాజ్, భీమ్ సింఘ్, అశ్విని గుండప్ప, కో ఆప్షన్ సభ్యులు వెంకట్ రామ్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఇర్ఫాన్, అడ్వకేట్ గోపాల్, రజాక్, రాజన్ గౌడ్, సంతోష్ గౌడ్, సంజీవ్, యోగానంద, రవి తదితరులు పాల్గొన్నారు.





స్వతంత్ర వేడుకల్లో అధికార బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో జెండా ఆవిష్కరణలో అధికార బీఆర్ఎస్ ప్రజాప్రతినిల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. తాండూరులో మరోసారి అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మధ్య వర్గ విభేదాలు బహిర్గతం అయ్యాయి.తాండూరు పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వతంత్ర వేడుకలలో పాత తాం దూరు అంబేద్కర్ పార్క్‌లో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి వర్గానికి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గానికి చెందిన వైస్ చైర్ పర్సన్ భర్త నరసింహులు మధ్య మాటల యుద్ధం కొనసాగింది. 'నువ్వెంత అంటే నువ్వెంత' అనే మాటల యుద్ధం నెలకొంది జెండాను ఆవిష్కరించేది నేనే అని మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న ఆవిష్కరించే క్రమంలో వైస్ చైర్ పర్సన్ భర్త నర్సింలు అడ్డుపడ్డరు. దీంతో 'మీరెవరు' అంటూ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్ నర్సింహులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసలు నువ్వెవరు' అంటూ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నెలకొంది. మున్సిపల్ విషయాల్లో బయట వ్యక్తులు మాట్లాడడం ఆశాస్పదంగా ఉందన్నారు. వై చైర్ పర్సన్ దీప నర్సింలు భర్త పై చైర్పర్సన్ స్వప్న పరిమల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పు నయం గొడవను సర్దుమనిగించే ప్రయత్నం చేశారు. 'ఎవరో చెప్తే మేము వినే స్థితిలో లేమని మాకు అన్ని తెలుసు హుందాగా ఉంటాం' అని మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్ తెలిపారు.అనంతరం చైర్ పర్సన్ స్వప్న, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి 'అన్న జెండాను ఆవిష్కరించు' అంటూ 'నేను ఇస్తున్న' అంటూ ఎమ్మెల్యే చేతికి జెండా తాడును మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్ అందించడంతో ఎమ్మెల్యే జెండాను ఆవిష్కరించారు. తాండూరు రాజకీయాల్లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గాలు బలంగానే ఉన్నాయి. రెండు గ్రూపుల మధ్య పట్టి వచ్చి గడ్డి వేస్తే అంటుకునే విధంగా గ్రూప్ రాజకీయాలు తారస్థాయికి చేరుకున్నాయి.

పరిగి మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో పరిగి మండల పరిధిలోని మంగళవారం వివిధ గ్రామాల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ప్రభుత్వ పాఠశాలల ఎదుట ప్రయివేట్ పాఠశాలల ఎదుట జెండాను ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పరిగి మున్సిపల్ కార్యాలయం ఎదుట పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తన నివాసంలో జెండాను ఎగరవేశారు. చిన్నారులు స్వతంత్ర సమరయోధుల వేషాధారణతో అందర్నీ ఆకట్టుకున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'మేరీ మాటీ మేరా దేశ్ ' కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీని పరిగి పట్టణ కేంద్రంలో టీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ భూనేటి జెండా ఊపి ప్రారంభించారు.





కొడంగల్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు





నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలంలోని ప్రజలు ఘనంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. కొడంగల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడీఏ శంకర్ రాథోడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల దగ్గర జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ సైదులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో సుజాత మోహన్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్పర్సన్ వాణిశ్రీ, పిఎసిఎస్ చైర్మన్ శివ కుమార్, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఏపీఎంగా శోభకు అవార్డు



నవతెలంగాణ-మంచాల

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లాలో డీఆర్‌డీఏ ఉత్తమ ఏపీఎంగా మంచాల మండలంలో పని చేసే ఏపీఎం శోభకు మంత్రి సబితాఇంద్రారెడ్డి అవార్డు అందజేశారు.

నేడు ఫార్మాసిటీకి భూములిచ్చిన రైతులకు ఇండ్ల స్థలాలు పంపిణీ

- తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి
- పాల్గొననున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-యాచారం

హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీకి భూములు ఇచ్చిన రైతులందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్టు తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్‌లో ఉదయం 10:30లకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. అర్హులందరూ సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.



గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

క్రీడలతో మానసికోల్లాసం

- సర్పంచ్ బండిమీది కృష్ణ మాదిగ
- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-యాచారం

క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని సర్పంచ్ బండిమీద కృష్ణమాదిగ అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లిలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రీమియర్ లీగ్ సీజన్-3 టోర్నమెంట్‌ను నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి టీం ఎంజి కింగ్స్ కెప్టెన్ నక్క మధు రూ.20,1 16లు, రెండోవ విజేత అవేంజెర్స్ టీం కెప్టెన్ మాస్కురి శివకు రూ.10,116లు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలోని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువతీ, యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ ప్రధానోపాధ్యాయులు కట్టెల జగదీష్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, బీఆర్ఎస్ యూత్ విభాగం తాండ్ర శివలింగం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెల కృష్ణయ్య, సీనియర్ నాయకులు బొరిగ యాదయ్య, గౌరోజు శ్రీనివాస్‌చారి, సోషల్ మీడియా కన్వీనర్ శెట్టిపల్లి రాజు, తదితరులున్నారు.

మంచాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మంచాల

మండల పరిషత్ కార్యాలయంలో 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు ఎంపీపీ జటోథ్ నర్మదాలచ్చిరాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్‌సింగ్, సూపరింటెండెంట్ జంగయ్య, స్థానిక సర్పంచ్ అనిరెడ్డి జగన్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీఎడమ నరేందర్‌రెడ్డి, ఏపీవో కె.వీరాంజనేయులు, ఏపీఎం శోభ, ఎంపీటీసీలు, మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, సీఆర్‌పీలు, సీసీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బ్యాచ్, బెల్ట్‌లు పంపిణీ

- బోడకొండ ఉపసర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా



నవతెలంగాణ-మంచాల

77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని బోడకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన సొంత ఖర్చులతో టై, బ్యాచ్, బెల్టులు అందించినట్టు ఉపసర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు కు తనవంతుగా సహాయ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి : సర్పంచ్



నవతెలంగాణ-షాబాద్

గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ముద్దెంగూడ సర్పంచ్ కుర్వ జయమ్మ సుదర్శన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో పీఏసీఎస్ డైరెక్టర్ పర్వేద నర్సింహులు విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం మాజీ సర్పంచులు బాలమణి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, లావణ్య వెంకటేష్ గౌడ్, ఎం పీటీసీ కుమ్మరి చెన్నయ్యలను ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి పాటు పడుతామన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉపసర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు లింగం, పాపిరెడ్డి, మల్లారెడ్డి, రాంచంద్రయ్య, రాజశేఖర్‌రెడ్డి, సురేష్, శేఖరయ్య, సత్య నారాయణ, ప్రధాన ఉపాధ్యాయులు కృష్టారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

లెనిన్ నగర్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మంచాల

మంచాల మండల పరిధి ఆరుట్ల గ్రామంలోని లెనిన్‌నగర్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించినట్టు దుబ్బాక సూర్యం మహారాజ్ తెలిపారు. ఈ వేడుకల్లో కంబాలపల్లి భాస్కర్, ఏర్పుల వీరేశం, కొండిగారి బుగ్గ రాములు, జోగు జగన్, జోగు నర్సింగ్, లెనిన్‌నగర్ యువకులు పాల్గొన్నారు.

77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య కలిసి జాతీయ జెండా విష్కరించారు.



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





- ఊరూరా ఎగిరిన జాతీయ జెండా
- ఎక్కడ చూసినా పారవసించిన దేశభక్తి
- దేశ త్యాగధనులకు అర్పించిన ఘన నివాళి

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఊరూరా జాతీయ జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ త్యాగధనుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారిని స్మరించుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. దీంతో ఆమె ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. యాచారం పోలీస్ స్టేషన్‌లో సీఐ సైదయ్య, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్‌లో సీఐ అంజయ్య జాతీయ జెండా ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. అనంతరం సహకార సంఘం సొసైటీ భవనంలో పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ వేడుకలు పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, యువజన సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, ఎంపీడీవో విజయ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.





మౌలిక వసతుల ఏర్పాటు అభినందనీయం

- నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్



నవతెలంగాణ-మంచాల

నోముల ప్రభుత్వ పాఠశాలలో చింతక్రింది చక్రపాణి మౌలిక వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పల్లాటి బాల్ రాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నోముల ప్రభుత్వ పాఠశాలలో చింతక్రింది చక్రపాణి స్వర్గీయ శ్రీ నల్లనాగుల బాల్‌రెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులు కూర్చోవడానికి కార్పెట్స్ (చెత్రంజిలు) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చింతక్రింది చక్రపాణి చిన్ననాటి నుంచి సేవా దృకథం గ్రామంలో అనేక సేవా కార్య క్రమాలు చేపడు తున్నట్టు తెలిపారు. గతంలో పాఠశాలకు వంట పాత్రలు అందించినట్టు గుర్తు చేశారు. ఈ సేవా కార్య క్రమంలో భాగంగా పాఠశాలల్లో గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవాలు, సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించేటప్పుడు విద్యార్థులు కూర్చోవడానికి ఇబ్బంది లేకుండా ఉండటానికి కార్పెట్స్(చెత్రంజీలు) అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ పల్లాటి జగన్, ఎచ్ఎం. సత్తారి రాజీ రెడ్డి, దాత చింతక్రింది చక్రపాణి, వార్డు సభ్యులు దూసరి లావణ్య, సిద్ధన్నాగారి వెంకట్ రెడ్డి, చింతక్రింది వీరేష్, ఎస్ఎంసీ సభ్యులు పల్లాటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాలు నాయక్, నవనీత, విజయ్, బాల్‌రాజ్, ఐలయ్య, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆరోగ్య కార్యకర్త నవనీత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





నవతెలంగాణ-శంకర్‌పల్లి

77వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకుని మంగళ వారం శంకర్‌పల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో మువ్వన్నెల జెండాలు రెపరె పలాడాయి. శంకర్‌పల్లి తదితరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సురేందర్ జెండావిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్ ఎదుట సీఐ వినాయకరెడ్డి, మోకిలా పోలీస్ స్టేషన్ ఎదుట నరేష్, మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట చైర్మన్ పాపారావు, సొసైటీ కార్యాలయం ఎదుట చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట డాక్టర్లు, వివిధ యువజన సంఘాల ఎదుట ఆయా సంఘాల అధ్యక్షులు, వివిధ పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల్లో గ్రామ సర్పంచులు గ్రామ కార్యదర్శులు కలిసి జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, గ్రామ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్ని జెండా ఆవిష్కరించారు.

శంకర్‌పల్లి : 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఆయనతోపాటు జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-ఆదిభట్ల

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ రఘువీర్‌రెడ్డి జాతీయ జెండావిష్కరించారు. అనం తరం వారు మాట్లాడుతూ యువత దేశానికి ఆదర్శంగా అన్నీ రంగాల్లో ఎదగాలన్నారు. ప్రజ లందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఎస్. వెంకటేష్ , ఎం. శ్రీనివాస్‌రావు, పి.రాజు, టి.కృష్ణయ్య, కె. లక్ష్మి నారాయణ, స్టాఫ్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

- ఎల్లమ్మతండా సర్పంచ్ సపావట్ పద్మ శ్రీదర్‌నాయక్ , వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మెన్ వెంకటేశ్వరరెడ్డి





నవతెలంగాణ-మంచాల

కంటి వైద్య శిబిరం, రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎల్లమ్మ తండా సర్పంచ్ సపావట్ శ్రీదర్ నాయక్ అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని ఎల్లమ్మతండా గ్రామంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం, రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వీవన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. వీఆర్ వన్ ఫౌం డేషన్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తండా మారుమూల గ్రామమైనా రక్త దానం చేయడానికి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు. ముఖ్య ంగా కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 25 మందికి త్వరలోనే కండ్ల అద్దాలు అంది స్తామనీ, మరో 40 మందికి కంటి ఆపరేషన్లు ఫౌండేషన్ ద్వారా చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భిక్షపతి, ఉపాధ్యక్షులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, సభ్యులు ఆశ్వాల బాల్ రాజ్, నర్సింహ, మాజీ ఎంపీపీ గెండే మోని జయమ్మ మల్లేశ్ తదితరులు ఉన్నారు.

పురవీధుల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నవతెలంగాణ-షాబాద్

షాబాద్ మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మంగళవారం షాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, పోలీస్ స్టేషన్, రాజకీయ పార్టీ కార్యాలయలు, ఆస్పత్రులు, యువ జన సంఘలు, అంగన్‌వాడీ కేంద్రాలు, తదితర కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ శేఖర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ యాదయ్యగౌడ్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీలో చైర్మన్ నర్సింగ్‌రావు, వ్యవసాయ కార్యాలయంపై వెంకటేశం, విద్యుత్ కార్యాలయంపై ఏఈ నరేందర్, ఎంఈవో కార్యాలయంపై ఎంఈవో శంకర్‌రాథోడ్, మండలంలోని 41 గ్రామ పంచాయతీ కార్యాలయలపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

- మాజీ జడ్పీటీసీ పగడాల యాదయ్య



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని చెన్నరెడ్డి గూడ ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కా. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్టు మాజీ జడ్పీటీసీ పగడాల యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు చేసి, దొరల గడీలను గడగడ లాడించిన తెలంగాణ వీర వనిత కా. మల్లు స్వరాజ్యం అని తెలిపారు. ఆమె జ్ఞాపకార్థం కా. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో బాగంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబోథ్‌కిషన్ నాయక్, ఎంపీటీసీ కాత్రోత్ పరంగా, ఉప సర్పంచ్ పిడుగు పరమేష్, సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు రావుల జంగయ్య, సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు ఎస్. రాజు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆర్.స్వామి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పగడాల వెంకటేష్, పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి అంతటి చంద్రయ్య, శాఖ కార్య దర్శిలు బెల్లీ పాండు, రమావత్ మోతిలాల్, గ్యార సబిత, డీవైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు పగడాల ప్రహ్లాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-షాబాద్

తమను రెగ్యులర్ చేయాలని మంగళవారం షాబాద్ తహసీల్దార్ చిన్నప్పలనాయుడుకు ఏఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని, ఆగస్టు 16 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న ఏఎన్ఎంల అందరికీ ఎటువంటి పరీక్షలు లేకుండా బేషరతుగా రెగ్యులర్ చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం జూలై 26వ తేదీన విడుదల చేసిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ నోటిఫికేషన్ 2, 2023ను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్షమ్మ, సుజాత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకోవాలి : సర్పంచ్





నవతెలంగాణ-శంకర్‌పల్లి

విద్యార్థులు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు, మిర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థుల కోసం దాత బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్ 80 మంది విద్యార్థులకు సొంతంగా ప్లేట్లు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతి కిషన్‌సింగ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కురుమ వెంకటేష్, వార్డు సభ్యులు వై. ప్రవీణ్ కుమార్, పి సురేందర్ రెడ్డి, వై. చిట్టెమ్మ, శారద, కమలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ యాదయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్‌లు అందజేత



నవతెలంగాణ-శంకర్‌పల్లి

పాఠశాల చదువుకుంటున్న విద్యార్థులకు నోట్ బుక్స్‌లు పంపిణీ చేసినట్టు మహారాజ్ పేట గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి అన్నారు. 77స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక శ్రీ రేసు సత్తిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహారాజ్ పేట్‌లో 250 మంది విద్యార్థులకు రూ.2 లక్షల50 వేలు విలువ ఉన్న రేసు సత్తిరెడ్డి తనయులు రేసు మహేందర్ రెడ్డి హైకోర్ట్ సీనియర్ న్యాయవాదులు, రేసు రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చైర్మెన్ తరపున పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ భద్రి.శ్రీకాంత్ ద్వారా విద్యార్థులకు 1వ తరగతి నుంచి పదోవ తరగతి విద్యార్థులకు నోట్‌బుక్స్, రాత పుస్తకాలు, ప్యాడ్స్ వివిధ రకాల విద్యకు సంభందించిన వస్తువులు అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాజ్‌పేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జీవన జ్యోతి, తాహేర్ అలి, వార్డు మెంబర్ గడ్డం. రవీందర్, ఎంపీటీసీ తనయులు తొండ.రవీందర్, గ్రామస్తులు సంతోష్, కృష్ణ, ఉపాధ్యాయులు సరిత, సంగీత, పుష్పలత, సుమతి, అశోక్, బాలరాజ్, రాజేందర్‌రెడ్డి, అనసూయ, రవీందర్ రెడ్డి, కృష్ణ, రియాజ్, జ్యోతి, విద్యార్థులు తదితరులున్నారు.

వీడియో రికార్డు సాంగ్ ఆవిష్కరణ : ఎంఈవో



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జన్వాడ వార్డు సభ్యులు గౌడిచర్ల వెంకటేష్ రచించి పాడిన వీడియో రికార్డును ఎంఈఓ సయ్యద్ అక్బర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్వాడ గ్రామంలో గౌడ్ చర్ల వెంకటేష్ మంచి రచయిత, గాయకుడని అభినందించారు. స్వాతంత్రం కోసం పోరాడిన నాయకులపై చిత్రీకరించి, పాట పాడటం చాలా బాగుందన్నారు. గ్రామస్తుల సమక్షంలో వీడియో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మోకిలా ఉపకేంద్రం ఆరోగ్య కార్యకర్తకు అవార్డు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మోకిలా ఉపకేంద్రం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బౌలార్దక సాధక మహిళా ఆరోగ్య కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న కంభంపాటి ధనలక్ష్మికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కలిసి అవార్డు అందజేశారు. రోగుల పట్ల కనపరచిన శ్రద్ధాసక్తులు, విధి నిర్వహణలో నిర్దేశించిన ఆదేశాల మేరకు వందశాతం పైగా పూర్తి చేసినందుకు, వారి సేవలను గుర్తించివారికి అవార్డు ప్రదానం చేసినట్టు డిప్యూటీ హెచ్‌వో దామోదర్ తెలిపారు.

పోచమ్మ తల్లి దేవస్థాన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఆమనగల్

పోచమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో కొత్త మల్లప్ప గుట్ట వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తోట గిరి యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, ముక్కరి కృష్ణయ్య తదితరుల సమక్షంలో పోచమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జనిగల గిరి యాదవ్, ఉపాధ్యక్షుడిగా ముక్కరి వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా బైకని అశోక్ యాదవ్, ముక్కరి పెద్ద శ్రీను యాదవ్, ముక్కరి ప్రవీణ్ యాదవ్, కమిటీ సభ్యులుగా టిల్లు యాదవ్, సముద్రాల వెంకటేష్ యాదవ్, బైకని నరసింహ యాదవ్, పర్వతాలు యాదవ్, సురేష్ యాదవ్ తదితరులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో స్థానిక యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టల్లో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-కొత్తూరు

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్లో బండారి కార్తీక్ తన మిత్రబృందంతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటిస్తూ... ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. కష్టపడి చదివినప్పుడు జీవితంలో అనుకున్న స్థాయికి చేరుకోవచ్చుని తెలిపారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విభిన్న రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు.

కండ్లకలకపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

లయన్ డాక్టర్ రెడ్డి నాయక్



నవతెలంగాణ-షాద్‌నగర్

కండ్లకలకపై విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని అలాగే వర్షాకాలం వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లయన్ డాక్టర్ రెడ్డి నాయక్ అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భవాని కంటి ఆస్పత్రి, భేరా సొసైటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బిస్కెట్లు, స్టేషనరీ అందజేశారు. అనంతరం విద్యార్థులకు కండ్లకలకపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండ్ల కలక వచ్చినట్లయితే చేతులు శుభ్రంగా చేసుకోవాలని, కంట్లో చుక్కల మందులు వాడాలని తెలిపారు. కంటి అద్దాలు వాడటం, కళ్ళు నలవకుండా ఉండడం, కంట్లో నీళ్లు కొట్టకుండా ఉండడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, రామచంద్రపూర్ సర్పంచ్ జహంగీర్, పెరుమాళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-తాండూర్ రూరల్

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రోజు కరణ్‌కోట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం జీనుగుర్తి గ్రామానికి చెందిన పులుసుమామిడి యేసప్ప తండ్రి నర్సప్ప (35) వృత్తి వ్యవసాయ కూలి పని చేస్తూ జీవనం సాగించేవాడు. మృతుడికి 12 సంవత్సరాల కింద చిన్న లింగంపల్లి గ్రామం చించోలి తాలూక కలుబుర్గి జిల్లా కు చెందిన అంజిలమ్మతో రెండవ పెండ్లి జరిగింది. మృతుడికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతూ ఉండేవి. నాలుగు రోజుల క్రితం భార్యతో గొడవ జరగగా ఆమె తమ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లింది. అప్పటి నుంచి రోజు మద్యం తాగుతు మనస్థాపనికి గురై సోమవారం రాత్రి ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో దూలానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు, చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం నిర్వహించారు. ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



తలకిందులుగా జాతీయ జెండా ఎగరవేత

నవతెలంగాణ-మాడ్గుల

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణలో భాగంగా మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం(ఈజీఎస్) వద్ద అదేవిధంగా ఎస్బీఐ బ్యాంకు వద్ద అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి జాతీయ జెండాను తలకిందులుగా ఎగరవేశారు. అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు గమనించి సూచించడంతో వెనువెంటనే కిందికి దించి సరిచేసి సరైన క్రమంలో ఎగురవేశారు. వ్యవహారంపై అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు యువజన సంఘాల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ జెండాపై అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- ఆమనగల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-ఆమనగల్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించిన ప్రజా రంజక మ్యానిఫెస్టోను గడప గడపకు చేరవేసి ప్రజలను చైతన్య పర్చాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేసే కార్యకర్తలకు తాను అండగా ఉంటానని ఆయన కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించారు. సమావేశంలో భాగంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుంకిరెడ్డి కాంగ్రెస్ కండువాలతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో స్థానిక, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్ నగర్

ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంతో పాటు పలు చోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం వీరులు చేసిన త్యాగాన్ని ఎన్నటికీ మరువలేమని అందుకే ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవాల్లో వారి త్యాగాలను స్మరించుకుంటున్నామని అన్నారు. సమాజంలో కులాలకు, మతాలకు అతీతంగా కలిసివచ్చి సామరస్యంగా ప్రజలందరూ మెలిగిన నాడే సంపూర్ణమైన అభివృద్ధి సహకారం అవుతుందని అన్నారు. ప్రతి మనిషిలో కష్టపడే తత్వం నిజాయితీ, త్యాగ గుణం ఉండాలని ఆకాంక్షించారు. వీటితోనే కుటుంబం గ్రామం రాష్ట్రం తద్వారా దేశం బాగుపడుతుందని అన్నారు. మానవసేవే మాధవ సేవ అన్న నానుడి పాటించి అందరిని సేవతో మెప్పించాలని అన్నారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన స్వతంత్ర వేడుకల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. అదే విధంగా అన్నిరంగాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తున్నదని తెలిపారు. తలసరి ఆదాయంలో దేశంలోనే రాష్ట్రం నంబర్ వన్‌గా ఉందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంపదను పెంచి పేదలకు పంచుతున్నారని చెప్పారు. మహాత్మా గాంధీ కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని పేర్కొన్నారు.





కార్యక్రమంలో ఎంపీపీ ఇద్రీస్, జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, సీఐ ప్రతాప్ లింగం, ఆర్డీఓ మాధవ రమణ, తహసీల్దార్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేయాలి





- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- మైసిగండి గ్రామంలో గాంధీజీ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆమనగల్

జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, మాజీ పీఏసీఎస్ చైర్మెన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని స్థానిక సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్‌తో కలిసి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అహింసా మార్గంతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనే లక్ష్యంగా నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. లండన్ ఉన్నత విద్యను అభ్యసించి దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి పాటుపడాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆర్పీ భాస్కర్ నాయక్, దుద్య నాయక్, రెడ్యానాయక్, జవహర్లాల్ నాయక్, హిరాసింగ్ నాయక్, కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సక్రి సోమ్లా నాయక్, పత్య నాయక్, రాజేష్ గౌడ్, చాంద్య నాయక్, తులసి రామ్ నాయక్, రాందాస్ నాయక్, యాదగిరి నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, వినోద్ నాయక్, దేవా నాయక్, శంకర్ నాయక్, రాజు, కార్యదర్శి సత్యం, వెంకటేష్, దేనా, సీతారామ్, ప్రవీణ్, హర్యా తదితరులు పాల్గొన్నారు.



యువత మంచిమార్గాన్ని ఎన్నుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-షాద్‌నగర్

యువత మంచి మార్గాన్ని ఎన్నుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకున్నపుడే మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. షాద్‌నగర్ రెడ్డి భవనంలో రెడ్డి సేవ సమితి ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో ఐదు మంది యువతి యువకులు పోలీస్ ఎంపికలో ఎస్ఐలుగా ఎంపికైనా వారికి సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్‌నగర్ మాజీ శాసనసభ్యులు చౌల్లపల్లి ప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గాలను ఎంచుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకున్నప్పుడే తల్లిదండ్రులకు సంతోషం కలుగుతుందన్నారు. ఎస్ఐ ఉద్యోగాలు సాధించిన ఎన్ నరేందర్‌రెడ్డి, పి.స్వాతి, జి.సంధ్యరాణి, టీ.చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, మంజులా రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, బాల్‌రెడ్డి, దామోదరరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదాసి కురువలకు కుల ధృవీకరణ పత్రాలకు సహకరిస్తాం

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



నవతెలంగాణ-షాద్‌నగర్

మాదాసి కురువలకు కులధృవీకరణ పాత్రల విషయంలో నా వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మాదాసి కురువ తాలూకా అధ్యక్షులు సింధం విఠలయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాల నిమిత్తం అనేకసార్లు మాదాసి కురువలు నన్ను కలిశారని, దీనిపై నేను అసెంబ్లీలో ప్రస్తావించానని తెలిపారు. ఈ సమస్యపై పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తొందరలోనే రివ్యూ సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ జాతీయ నాయకులు దిబ్బనగంటి రంగన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కన్వీనర్ సత్తయ్య, తాలూకా గౌరవాధ్యక్షులు బండ వెంకటేష్, దయాల నర్సింలు, గుడిపల్లి బీరప్ప, కోరే రాజు, జడ్పీటీసీ బంగారు స్వరూప రాములు, కొత్తూరు జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, చేగురు పిఎసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, ఎంపీటీసీ లతా శ్రీశైలం, సిద్ధాపూర్ సర్పంచ్ వద్దే తులసమ్మ బాలయ్య, మక్తగూడ సర్పంచ్ పాట్ల రాజు, నరసప్పగూడ సర్పంచ్ గోవింద్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం



- మండల విద్యాధికారి శంకర్ రాథోడ్
- విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, షూష్ పంపిణీ

నవతెలంగాణ-షాద్‌నగర్

ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ తండా సర్పంచ్ సుమితా చందు నాయక్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు బ్యాగులు, బట్టలు, బూట్లు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సహాయాన్ని అందజేసినందుకు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ రాథోడ్ మాట్లాడుతూ సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి పాటుపడుటమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు సామాజిక వేత్తలు చేయూత ఇవ్వాలని, నిరుపేద విద్యార్థుల చదువులకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షించారు. సామాజిక సేవా కార్యక్రమాలు మనసుకు తృప్తిని కలిగిస్తుందని ఎంత సంపాధించిన ఇతరులకు సహాయపడని ధనం వృధా అని సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొని నిరుపేదలకు అండగా నిలవాలని గ్రామ సర్పంచ్ సుమితా చందు నాయక్ పిలుపునిచ్చారు. నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచిన సర్పంచ్ సుమితా చందు నాయక్ దంపతులను ఉపాధ్యాయులు, గ్రామస్తులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమనగల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, ఎంపీపీ నేనావత్ ఆనిత విజయ్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, ఏఎంసీ, పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనలో కళాకారుల కృషి చాలా గొప్పది



- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా
- జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్, గంప లక్ష్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాకారులకు ప్రోత్సాహకాలు అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల కృషి మరువలేనిదని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం జర్పుల రాధాకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దశరథ్ నాయక్ తన కుమారుని జ్ఞాపకార్థం స్థాపించిన జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్థానిక మహిళా కోలాట కళాకారులకు రూ.30 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అదేవిధంగా పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ తన తండ్రి జ్ఞాపకార్థం స్థాపించిన గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 30 మంది కోలాట మహిళా కళాకారులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాకారులకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు జోగు వీరయ్య, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్ నాయక్, సర్పంచులు హంస మోత్య నాయక్, నాగమణి వెంకోబా, ఉపసర్పంచ్ రామకృష్ణ, డైరెక్టర్లు సేవ్యా నాయక్, లాయఖ్ అలీ, వెంకటయ్య, మంగళపల్లి నర్సింహ, బిక్షపతి, రామచంద్రయ్య, శ్రీను నాయక్, ప్రేమ్, రమేష్, హర్యా నాయక్, రాజు, లక్పతి నాయక్, రమేష్, మహేష్, పాండు, ప్రశాంత్, నరసింహ, సక్రు, టిక్ లాల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డ్స్ అందుకున్న మండల అధికారులు



నవతెలంగాణ-యాచారం

77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బాగా పనిచేసిన అధికారులను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. దీనిలో భాగంగా యాచారం మండలం ఎంపీడీవో విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ కావ్య, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ పోలోజు కృష్ణమాచారిలు మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్తమ అవార్డు మరింత పనిచేసేందుకు ప్రోత్సాహాన్ని నింపిందని ఎంపీడీవో చెప్పారు. అవార్డ్స్ అందుకోవడంతో వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.







ఇబ్రహీంపట్నంలో...... నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి



ఇబ్రహీంపట్నంలో...... నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి



ఇబ్రహీంపట్నంలో...... నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి







తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయల ఎదుట జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తలకొండపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఉపతహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, ఎంపీడీవో శ్రీకాంత్, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేష్ జెండాను ఆవిష్కరించారు. నవతెలంగాణ-తలకొండపల్లి

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ ప్రయివేటు ప్రభుత్వ కార్యాలయాలపై మువన్నెల జండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో స్థానిక శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కృపేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వివిఎల్ చంద్రకళ జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం



మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ చైర్ పర్సన్ కంపరి స్రవంతి చందు జెండా ఎగురవేశారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలపై అధికారులు, ప్రధానోపాధ్యాయులు జండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామ పంచాయతీల ఎదుట సర్పంచులు జండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలువురిని సన్మానించారు.















కొత్తూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కొత్తూరు

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కొత్తూరులో ఘనంగా నిర్వహించారు. మండల్ పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జానకి, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పోలీస్ స్టేషన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ రెడ్డి, విశ్వశాంతి యువజన సంఘం వద్ద సంఘ అధ్యక్షులు మేకల రవీందర్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

77వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకున్ని జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మంగళవారం గండిపేట్ మండలంలోని నార్సింగి, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీల్లో జాతీయ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-గండిపేట్**


నార్సింగి మున్సిపాలిటీ ఉత్తమ కార్మికురాలిని సన్మానిస్తున్న చైర్‌పర్సన్ రేఖాయాదగిరి. పాల్గొన్న కమిషనర్.


గౌలిదొడ్డిలో చిన్నారులతో కలిసి మువ్వన్నెల జెండా కార్యక్రమంల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ రేఖాయాదగిరి.


స్వతంత్ర్య వేడుకల్లో చైర్‌పర్సన్, కౌన్సిలర్ ఉషారాణి.


ఖానాపూర్ గ్రామానికి చెందిన ఉత్తమ కార్మికుడు పెద్దపల్లి మల్లేష్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్ ఉషారాణి.


ప్రభుత్వ పాఠశాల్లో పదోతరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు నగదు అందజేస్తున్న కార్పొరేటర్ షాపూరం పుష్పమ్మ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్న కృష్ణారెడ్డి.


పోలీసు అకాడమీల్లో జాతీయా జెండాను అవిష్కరిస్తున్న అప్పా డైరెక్టర్, పాల్గొన్న పోలీసు ఉన్నత అధికారులు.


హైదర్షాకోట్ ప్రాథమిక పాఠశాల్లో జెండావిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావ్. పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు.


కోకాపేట్ ఐదవ వార్డుల్లో జెండావిష్కరిస్తున్న కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి పాల్గొన్న నాయకులు.


ఖానాపూర్‌లో మొదటి సారి జెండావిష్కరిస్తున్న సహకార సంఘం చైర్మెన్ తోలుకట్ట కృష్ణ పాల్గొన్న అఖిల పక్ష నాయకులు.


నార్సింగిల్లో జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్ పాల్గొన్న కౌన్సిలర్ అరుణజ్యోతి విద్యార్థులు.


నార్సింగి మున్సిపల్ కార్యాలయంల్లో జెండావిష్కరణ కార్యక్రమంల్లో పాల్గొన్న పాలక వర్గం, అధికారులు.


నార్సింగి 6వ వార్డుల్లో జెండావిష్కరిస్తున్న కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్.


బండ్లగూడలోని హిమాయత్‌సాగర్ లార్డ్ ఇంజనీరింగ్ కాలేజీల్లో జెండావిష్కరిస్తున్న సెక్రటరీ రిజ్వానాబేగం, పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ రవికిషోర్‌సింగ్ ఉపాధ్యాయులు,


బండ్లగూడ 7వ వార్డుల్లో జెండావిష్కరణల్లో పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్.


బండ్లగూడ మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న మేయర్ మహేందర్ గౌడ్ పాల్గొన్న కమిషనర్ శరత్‌చంద్ర, కార్పొరేటర్లు.


మంచిరేవుల వార్డు అఫీసుల్లో జెండా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు విద్యార్థులు.


మణికొండ మున్సిపల్ కార్యాలయంల్లో జెండావిష్కరిస్తున్న చైర్మెన్ కస్తూరి నరేందర్ పాల్గొన్న వైస్ చైర్మెన్ కమిషనర్ పాల్గునకుమార్.


మణికొండ ప్రభుత్వ పాఠశాల్లో జెండా వేడుకల్లో పాల్గొన్న ఫ్లోర్ లీడర్ రామాకృష్ణారెడ్డి, నాయకులు.


ఖానాపూర్‌లో జెండా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జరనల్ సెక్రటరీ పెద్దపుల్లి కృష్ణ, (కిషన్) పాల్గొన్న నాయకులు.


జెండావిష్కరణల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు.


నార్సింగి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు జెండావిష్కరిస్తున్న చైర్మెన్ దూడల వేంకటేష్‌గౌడ్ పాల్గొన్న పాలక వర్గ సభ్యులు.


జాతీయా జెండాను చూపుతున్న కాంగ్రెస్ యువ నాయకులు.


మణికొండలో జెండా కార్యక్రమంల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


జెండా కార్యక్రమంల్లో పాల్గొన్న చిన్నారులతో సందడి చేస్తున్న కౌన్సిలర్ లక్ష్మీప్రవళికిరణ్‌కుమార్.


పదోతరగతి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు 2 వేల చొప్పున 16 మంది విద్యార్థులకు హెడ్‌మాస్టర్ విజయ్‌కుమార్ సమక్షంలో నగదును అందజేసిన ఉపాధ్యాయులు జామ కుశాల్.


నార్సింగి గురుకుల పాఠశాల్లో జెండావిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ కృపవరం పాల్గొన్న ఉపాధ్యాయురాలు, సిబ్బంది, విద్యార్థునులు.


ఖానాపూర్‌లో జెండావిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా పాల్గొన్నారు.


ఖానాపూర్‌లో ఛత్రపతి శివాజీ అసోషియోషన్ తరుపున 77వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకున్ని వాల్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహా, పెద్ద పుల్లి కృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణి చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల కోసం అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. దళితబంధు పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయంతో దళితుల జీవితాల్లో వెలుగు నింపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, ఎకరాకు రూ.10 వేల పంట పెట్టుబడి సాయం అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, చేవెళ్ల ఆర్డీవో సాయిరామ్, తహసీల్దార్ కృష్ణయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటరంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సిములు, ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్ జంగారెడ్డి, హన్మంత్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు తెలుగు వెంకటేష్, ఫయాజ్, కృష్ణ, ముడిమ్యాల సాయి కుమార్, మాజీ డైరెక్టర్ యాదగిరి, ఘని, సీనియర్ నాయకులు రమణా రెడ్డి, కుంచం శివకుమార్, నర్సిములు, నాయకులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంచాల సీఐ కాశీ విశ్వనాథ్

నవతెలంగాణ-మంచాల

మంచాల పోలీస్ స్టేషన్‌లో 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంచాల సీఐ కాశీ విశ్వనాథ్ జాతీయ జెండావిష్కరించారు.ఈ వేడుకల్లో ఎస్ఐ రవికుమార్, ఏఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యవర్గం నియామకం

నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శిగా రాళ్ల గూడెం రామ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మల్గారి నరసింహారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి వారికి నియామక పత్రం అందజేశారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసంతం, గుండాల రాములు, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, పాండు, శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేబీఐటీలో మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం



నవతెలంగాణ-మొయినాబాద్

జేబీఐఈటీ ఇంజినీరింగ్ కళాశాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీసీ కృష్ణమాచారి మొక్కలను నాటినట్టు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.తిరుపతిరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేజర్ జనరల్ జూనియర్ ఆర్సీ. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట రమణారెడ్డి, క్యాంపస్ అడ్మినిస్ట్రేటర్ రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ యుగంధర్ రెడ్డి, టీం స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కార్తికేయన్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ విగ్నేష్, సెక్యూరిటీ ఆఫీసర్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్ వాలంటర్స్ ప్రవీణ్ కుమార్, తపస్వి పాల్గొన్నారు.



యాచారంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నందివనపర్తిలో జాతీయ జెండాను ఎగురవేసిన సర్పంచ్ ఉదయశ్రీ

మంత్రి హరీశ్‌రావు రావు పర్యటన విజయవంతం చేయాలి



● బీఆర్ఎస్ అధ్యక్షులు కొప్పు జంగయ్య

నవతెలంగాణ-ఆదిభట్ల

17న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఆర్థిక, వైద్య శాఖా మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హజరవుతున్నట్టు ఆదిభట్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు కొప్పు జంగయ్య తెలిపారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కళ్లెం జంగారెడ్డి గార్డెన్‌లో మంగళవారం బీఆర్ ఎస్ నాయ కుల ముఖ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు కొప్పు జంగయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజక డవర్గంలో రూ.68 కోట్ల 21 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు 17న ఆర్థిక, వైద్య శాఖా మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కర్యక్రమలో జనరల్ సెక్రెటరీ పొట్టి. శ్రీకాంత్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ గూడూరి వెంక టేష్, కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు వార్డు అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పొట్టి ఐలయ్య, తులసిగిరి నరేష్, ముక్కెరి నారాయణ, రవీందర్, గోపాగాళ్ల మహేందర్, రవీందర్, కొప్పు దర్శన్, కంతి దయాకర్, బాల్ రెడ్డి, అంజన్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మేడిపల్లిలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మొయినాబాద్

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏఈలు బానోతు హాము నాయక్, రాజేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించి, జాతీయ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, యాదగిరి, లైన్‌మెన్లు ప్రభాకర్, నరేష్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీవో కార్యాలయంలో ఆవరణలో ఆర్డీవో సురాజ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం ఎంపీపీ మంద జ్యోతి, తహసీల్దార్ కార్యాలయంలో కె.గోపాల్, సింగల్ విండో కార్యాలయం ఆవరణలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, కందుకూరు పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో విష్ణువర్ధన్ రెడ్డి, జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ టీసీ బొక్క జంగారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా బీఎన్‌రెడ్డి ట్రస్టు

● చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి

● 10/10 సాధించిన విద్యార్థికి రూ.25వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-యాచారం

ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివే పేద విద్యార్థులకు బీ.ఎన్.రెడ్డి ట్రస్ట్ చేయూతను అందిస్తుందని చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదిలో 10/10 శాతం సాధించిన ముచ్చర్ల సాయికిరణ్‌ను సన్మానించి, బి.ఎన్. రెడ్డి ట్రస్ట్ తరపున రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులంతా చిన్నతనం నుంచే ఒక లక్ష్యంతో చదవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతమైన స్థానంలో చూడాలని కలలు కంటారని, ఆ కలలను విద్యార్థులు సహకారం చేసే విధంగా ముందుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన సాయికిరణ్ పదికి పది శాతం సాధించి, మండలంలోని గ్రామానికి మంచి పేరు తెచ్చారని అభినందించారు. ఆయన పై చదువులకు సంబంధించి బి.ఎస్.రెడ్డి ట్రస్టు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంబాళ్లపల్లి ఉదయశ్రీ, పంచాయతీ కార్యదర్శి శ్యాం సుందర్, పాఠశాల హెచ్ఎం కిషన్ నాయక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆదిభట్ల మున్సిపాలిటీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్‌గౌడ్ జాతీయ జెండావిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత దేశానికి ఆదర్శంగా అన్నీ రంగాల్లో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోరే కలమ్మ జంగయ్య, కౌన్సిలర్స్, సిబ్బంది తదితరులున్నారు.

నవతెలంగాణ-ఆదిభట్ల





అమరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం

- పీఏసీఎస్ బ్యాంకు చైర్మన్ మందడి చంద్రారెడ్డి

నవతెలంగాణ-మొయినాబాద్

స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమే 77వ భారత స్వాతంత్ర దినోత్సవమని పీఏసీఎస్ బ్యాంక్ చైర్మెన్ మందడి చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సురంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలను లెక్క చేయకుండా భారతదేశానికి స్వాతంత్రం సంపాదించారనీ, కాంగ్రెస్ పార్టీ కూడా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా భారతదేశంలో మతకల్లోలాలు, ఘర్షణలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సాగేది కాంగ్రెస్ పాలనలోనే అని అన్నారు. మమతా హై స్కూల్ పాఠశాల విద్యార్థులతో కలిసి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాటి జగన్మోహన్‌రెడ్డి, దర్గ మహేం దర్, నరసింహారెడ్డి, రామ్‌రెడ్డి, ఉప్పరి శ్రీనివాస్, అనిత చిరిగిద్ద భూపాల్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి నరసింహారెడ్డి, పొద్దుటూరి యాదయ్య, నడిమింటి గంగమ్మ, సీఈఓ మనోహర్ రెడ్డి, క్లర్క్ చెన్నారెడ్డి, మాణిక్ రెడ్డి,జగదీష్ శివకుమార్ ,వెంకటయ్య ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యా లయం వద్ద ఎంపీడీవో నర్సింహులు, పోలీసుస్టేషన్‌లో సీఐ.ముని, తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహమూద్ అలీ, సహకార సంఘం కార్యాలయంలో మంచె పాండు యాదవ్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో సురసాని సురేందర్‌రెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద కృష్ణయ్య, ఎక్సైజ్ కార్యాలయంలో వీణారెడ్డిలు కలిసి ఆయా ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్, సహకార బ్యాంక్ చైర్మన్ మంచెపాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆనందం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకులు కూన యాదయ్య, ఎంపీటీసీ విజయ్‌కుమార్, నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, దోమ శ్రీనివాస్ రెడ్డి, నవీన్, కాకి కుమార్, శ్రీనువాస్, స్వప్న రవీందర్, మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకోల్‌లో ఘనంగా స్వాతంత్రత వేడుకలు

నవతెలంణ-మహేశ్వరం

మహేశ్వరం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామ పంచాయతీ కార్యాలయాలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మంగళవారం గ్రామ సర్పంచ్ థామస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ గాదె థామస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ 77వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఉప సర్పంచ్ బొజ్జం చంద్రయా యాదవ్, వార్డ్ మెంబర్స్ కొండని లక్ష్మణ్ ,గూడెపు శ్రీను, ఆరడి వెంకటేష్ యాదవ్, బక్కని రవి మాదిగ ,సుధాకర్ ,కాసాని శీను ,మల్లేష్ యాదవ్ ,రమేష్ యాదవ్ ,,బొజ్జం మల్లేష్, ఆనంద్ గౌడ్, పులిమామిడి పర్వతాలు గౌడ్, బక్కని రాజు, సురేష్ గౌడ్, అనిల్, కొండని మహేందర్ ,,పంచాయతీ సెక్రెటరీ బొమ్మ శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాల్ సంతకు ప్రభుత్వం ఐదెకరాల భూమి కేటాయించాలి

- సంతకు కనీస సౌకర్యాలు కల్పించని గ్రామపంచాయతీ
- రూ.70 లక్షలు పలికినా సౌకర్యాలు నిల్
- జీవాలకు కనీస నీడ, నీళ్లు కరువు
- ఏర్పాటు చేయని మరుగుదొడ్లు
- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అమీర్పేట మల్లేష్ జీఎంపీఎస్ అధ్యక్షులు శ్రీశైలం



మాల్ లో పశువుల సంతను సందర్శిస్తున్న జీఎంపీఎస్ నాయకులు

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మాల్ కేంద్రంలో నిర్వహిస్తున్న పశువుల సంతకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐదెకరాల భూమి కేటాయించాలని జీఎంపీ ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమీర్పేట మల్లేష్, గౌర శ్రీశైలంలు డిమాండ్ చేశారు. మంగళవారం మాల్ కేంద్రంలో జరుగుతున్న పశువుల సంతను జీఎంపీఎస్ నాయకులు సందర్శించి వినియో గ దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే మాల్ పశువుల సంత పెద్దదని గుర్తు చేశారు. ప్రతి ఏడాది సంత వేలం ద్వారా రూ.70 లక్షలకు పైగా పలుకుతుందని తెలిపారు. సంతలో తాగడానికి నీరు, ఉండడానికి నీడ కల్పించ డంలో గ్రామపంచాయతీ పూర్తిగా విఫల మైందని మండి పడ్డారు. సంతలో పశువులకు తాగడానికి మంచినీళ్ల, ఉండడానికి నీడ కల్పించలేదని విమర్శించారు. ప్రతి ఏటా లక్షల్లో రూపాయల వేలం రూపంలో గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుం దన్నారు. సంత వినియోగదారులకు మరుగుదొడ్లు, ఉండడానికి కనీస సౌకర్యాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాల్ పశువుల సంతలో కనీస సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బర్ల మల్లేష్, జిల్లా కోశాధికారి అచ్చన రమేష్, నాయకులు జంగయ్య గొర్రెల కాపర్లు, రైతులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-మాడ్గుల

మాడుగుల మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డి అందరూ ఎంపీటీసీ సభ్యులు, పలువురు సర్పంచులు, నాయకులు, అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా ఇతర అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు ఎదుట సంబంధిత శాఖ అధికారులు, సర్పంచులు ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఆవిష్కరించి, దేశ నాయకుల త్యాగాలను స్మరించుకుని స్వీట్లు పంచిపెట్టారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొర్ర శంకర్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, కొత్త పాండు గౌడ్, గ్యార వెంకటయ్య, నారమ్మ, కృష్ణమ్మ లక్ష్మి, భారతి, తిరుపతమ్మ, సరిత, మాడుగుల సర్పంచ్ అంబల్ల జంగయ్య గౌడ్, ఉప సర్పంచ్ మిద్దె రాములు, ఎంపీడీవో రాఘవులు, డిప్యూటీ తహసీల్దార్, ఏవో గౌతం కుమార్, ఏపీఎం నర్సింలు, ఏపీవో నర్సింగ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శివలీల, నాయకులు వెంకటయ్య, బ్రహ్మం, జల్ల యాదయ్య గౌడ్, మస్న విష్ణు, భాస్కర్, కుమార్, మహేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఆదిభట్ల

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపీ పటేల్‌గూడ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనతంతరం జాతీయ జెండావిష్కరించారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చేసి, ప్రసంగాలు, పాటలు పాడి పలువురిని ఆకట్టుకున్నారు.ఈ పాఠశాలలోని డిజిటల్ ల్యాబ్ , కంప్యూటర్ల క్యాబిన్ కోసం రూ. 70 వేలు తన సొంత ఖర్చులతో గ్రామ పెద్దలు భవానీ దేవదాసు ఏర్పాటు చేసి, ప్రారం భించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వారిని భవానీ దేవదాసును సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొట్టి రాములు హాజరై, మాట్లా డుతూ పిల్లల భవిష్యతే దేశ భవిష్యత్ అని అన్నారు. కౌన్సి లర్ నారని మౌనిక సుధాకర్ గౌడ్ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌక ర్యాలను, పుస్తకాలు, నోట్‌బుక్కులు, మధ్యాహ్న భోజనం, రాగి మాల్ట్ అందిస్తుందని తెలిపారు. ప్రయి వేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠ శాలలో విద్య అందుతుందన్నారు. ఈ కార్య క్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కామండ్ల యాదగిరి, వైద్యులు హనుమంతరావు, కంప్యూటర్ కేబిన్స్ ఏర్పాటు చేసినటువంటి భవాని దేవదాసు కుమారుడు భవానిమధు, డొంకని కిషోర్, గ్రామ ప్రజా ప్రతినిధులు, యువకులు, పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చిత్తాపూర్, చీదెడ్ గ్రామాల్లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ





నవతెలంగాణ-మంచాల

మంచాల మండల పరిధిలోని చిత్తాపూర్ , చీదేడ్ గ్రామాల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తాపూర్, చీదేడ్ ప్రభుత్వ పాఠశాల్లో సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మాజీ ఎమ్మెల్యే కా. మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ పగడాల యాదయ్య, చిత్తా పూర్ సర్పంచ్ బొడ్డు నాగరాజుగౌడ్, చీదేడ్ సర్పంచ్ బైరీక రమాకాంత్ రెడ్డి, ఉపసర్పంచ్ గునుగుల తిరు మల్లేశ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగిల్ల శ్యామ్‌సుందర్, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మెన్‌లు, ఉపాధ్యాయులు, సీపీఐ(ఎం) గ్రామ కమిటీ కార్యదర్శిలు కర్నాటి వెంకయ్య, జీలమోని శర్మేష్, వార్డు సభ్యులు, ఎస్ఎంసీ సభ్యులు, డీవైఎఫ్ఐ మండలాధ్యక్షులు దేవరకొండ రామకృష్ణ పాల్గొన్నారు.

చేవెళ్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చేవెళ్ల

76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామా లతో పాటు మండల కేంద్రంలో ఘనంగా నిర్వ హించారు. మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, అధి కారులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ సాయి రామ్, ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణా రెడ్డి, తహసీల్దారు కార్యాల యంపై కష్ణయ్య, చేవెళ్ల పీఏసీఎస్ కార్యాలయంపై దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ బండారు శైలజా రెడ్డి ఆయా కార్యాలయం పై ఆయా కార్యాలయ అధికారుల పై జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ గంగి యాద య్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాసయాదవ్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీవోగా నర్సింహులు

నవతెలంగాణ-మహేశ్వరం

ఉత్తమ ఎంపీడీవోగా మహేశ్వరం ఎంఎ డీవో నర్సింహులు ఎంపికైయారు. మంగళ వారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయనకు ఉత్తమ అవార్డు అందజేశారు.



ఉద్యోగ విరమణ పొందిన సత్యన్నకు ఆర్థికసాయం

- ఏఎంసీ చైర్మెన్ ప్రశాంత్ గౌడ్



నవతెలంగాణ-నవాబుపేట్

మండల పరిధిలోని అక్నాపూర్‌లో 35 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలలో వృత్తిరీత్యా ప్రయివేట్ అటెండర్‌గా పనిచేస్తు గ్రామస్తుల మన్ననలు పొందారు. అక్షరాలు మొదలుకొని ఆటపాటలు అన్నీ తానై విద్యార్థులకు మొదటి గురువుగా అయ్యారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, వివిధ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రయివేటు ఉద్యోగులు సత్యన్నకు మంగళవారం వీడుకోలు సమావేశం ఏర్పారు చేశారు. ఏఎం సి చైర్మెన్ ప్రశాంత్ గౌడ్ సత్యన్నకు రూ. 20 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమానికి మండల ఏఎంసీ చైర్మెన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ...అటెండర్‌గా వచ్చిన సత్తయ్య చేసిన సేవలు వెలకట్టలేనివని గ్రామస్తులు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తలారి అజయ్ కుమార్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్లు చంద్రయ్య గౌడ్, రాజు, రమేష్, బానూరి నర్సిములు, బేగరి దేవదాస్, తలారి ఆశీర్వాదం, సర్వర్ ఖాన్, గ్రామ పెద్దలు యువజన సంఘ నాయకులు తదితరులున్నారు.

ధారూరు మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-ధారూరు

మండల కేంద్రంలో వేడుకలను పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాసంస్థలలో స్వచ్ఛంద సంస్థలలో అంగన్‌వాడీ కేంద్రాలలో స్వాతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొండాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ కవాతు చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు రాజకీయ నాయకులు, గ్రామ పంచాయతీ, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బంట్వారం

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగ జరిగాయి. మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతుబంధు మండలాధ్యక్షులు ఖాజా పాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మనసున్న నాయకుడు విఠల్ రెడ్డి



- మాజీ మండలాధ్యక్షులు నారాయణరెడ్డి
- ఘనంగా ఎమ్మెల్యే పైలెట్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దేముల్

తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రివిఠల్ రెడ్డి మనసున్న నాయకుడని మాజీ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు మంబాపూర్ నారాయణరెడ్డి కొనియాడారు. మంగళవారం అర్ధరాత్రి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

బార్వాద్ తండాలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల కేంద్రంలోని బార్వాద్ తండాలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ చవాన్ కవిత మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాలసోమారంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బంట్వారం

మండల పరిధిలోని మాలసోమరంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించారు. సర్పంచ్ నరసింహా రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం మల్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయావరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి పండరి. కార్యక్రమంలో ఎంపీటీసీ. రవి సిండే. గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు. **నవతెలంగాణ తాండూర్ రూరల్**

అంత్యక్రియలకు టీఆర్ఆర్ ఆర్థికసాయం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన మున్నూరు వెంకటమ్మ సోమవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు పరిగి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో గుండాల కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాయకుడు పి ప్రభాకర్ రెడ్డి, కే జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామ్ గోవర్ధన్ రెడ్డి, హోటల్ బాలప్ప, యువ నాయకులు పి.రామచంద్రారెడ్డి, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో కొజ్జా అంజిలమ్మ మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, తన అనుచరుల ద్వారా బాధిత కుటం బానికి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఇక్కి సురేందర్, డప్పు చంద్రశేఖర్, వార్డ్ మెంబెర్ డప్పు రమేష్, ఇక్కి వెంకటేష్, కొమ్ముగాళ్ల నరేష్, ఈరారపు వెంకటయ్య, ఇక్కి వెంకట్, జంగయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ





మండల గ్రామ పంచాయతీ ఎదుట సర్పంచ్ కె.రాజిరెడ్డి జాతీయ జెండ ఎగరవేశారు. జాతీయ గీతలాపన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



తాండూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు తాండూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ తారాసింగ్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్, వ్యవసాయ వ్యవసాయ ఏడీ కార్యాలయ ఆవరణలో ఏడీ రుద్ర మూర్తి, ఐసీడీఎస్ కార్యాలయావరణలో సీడీపీఓ రేణుక. మహిళా సమైక్య కార్యాలయావరణలో మహిళా మండల అధ్యక్షురాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు పాఠశాలలో ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు జాతీయ పథకాన్ని ఎగరవేశారు.

నవతెలంగాణ తాండూర్ రూరల్

6వ వార్డులో సీసీరోడ్డు పనులు ప్రారంభం



- సర్పంచ్ కె.రాజిరెడ్డి

నవతెలంగాణ-దోమ

దోమ గ్రామంచాయతీ పరిధిలోని 6వ వార్డులో సర్పంచ్ కె.రాజిరెడ్డి మంగళవారం సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. పంచాయతీ పరిధిలో మరి న్నీ వార్డుల్లో కొన్ని సీసీరోడ్డు నిర్మాణాలు ఉన్నాయనీ పంచాయతీలకు కేంద్రం, రాష్ట్ర నిధులు నిలిచి పోవడంతో ఇబ్బందులున్నా ప్రజల అవసరాల మేరకు ప నులు చేస్తూనే ఉన్నామన్నారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు చాకలి నిరోశ, యువకులు కోసనం చంద్ర రెడ్డీ, పి.రఘువెందర్ రెడ్డీ, మున్నూరు వెంకటయ్య, ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకులు విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు



- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్

నవతెలంగాణ-తాండూరు

తాండూర్ పట్టణ కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘ నంగా జరిగాయి. ఈ సందర్భంగా తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆయన తండ్రి విఠల్ రెడ్డిని శాలువా పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, నా యకులు విఠల్ రెడ్డి తాండూర్ అభివృద్ధితోపాటు బీఆర్ఎస్‌కు విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. విఠల్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరు పుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిసాయం



- టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేశ్ బాబు

నవతెలంగాణ-దోమ

మండల కేంద్రానికి చెందిన కొజ్జ అంజిలమ్మ మరణించింది. విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ కార్యదర్శి, పరిగి ఇన్‌చార్జి కాసాని వీరేశ్ బాబు, బాధితకుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అనంతయ్య, చంద్ర శేఖర్, సురేష్, సురేందర్, కొమ్ముగల్ల కృష్ణ, హరిబాబు, వెంకటేష్, వెంకటయ్య నర్సింలు, కాసాని యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడలలో నడుద్దాం

- దోమ పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి





నవతెలంగాణ-దోమ

మహనీయుల అడుగుజాడల్లో నడుద్దామని దో మ పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్వాతం త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని సోసైటీ కార్యాలయంలో మువ్వ న్నెల జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిం చారు. అనంతరం క్రాంతి విద్యాలయం విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు అందజేశారు. అనంతరం మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రె డ్డి జన్మదినం సందర్భంగా దోమ పీఏసీఎస్ చైర్మెన్, సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో సీఈఓ యాదగిరి, డైరెక్టర్లు వా ర్ల భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, జె.వెంకటయ్య, నాయక్, ఎంపీటీసీ నర్సింలు, విజయ ఆంజనేయులు, సిబ్బం ది దస్తయ్య, శ్రీనివాస్, పాండు, యాదయ్య తదితరులున్నారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం



నవతెలంగాణ-కొడంగల్

మండలంలోని చిన్న నందిగామలో 77వ స్వా తంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను సర్పం చ్ సావిత్రమ్మ ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సావిత్రమ్మ, పీఏసీఎస్ డైరె క్టర్ వినోద్, బీఆర్ఎస్ నాయకులు సాయిలు మాటా డుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదలకు వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం ఎంతో మంది సమరయోధులు ఎం తోమంది జీవితాలను స్వాతంత్ర్యం కోసం అంకితం చేశారని స్వేచ్ఛ, స్వాతంత్రాలను పొందుతున్నామంటే అది మహనీయులు త్యాగ ఫలితమే అని అన్నారు. గడిచిన 76 సంవత్సరాల్లో భారతదేశం అన్ని రంగాల్లో ఎంతో అభివద్ధి సాధించిందని కానీ ఇప్పటికీ కొన్ని రంగాలలో వెనుకబడి పోతుందని దానికి గల కారణం స్వతంత్ర సమరయోధులు స్ఫూర్తిని నేటి యువతరం మర్చిపోవడమేనని గుర్తు చేశారు. అనం తరం చేతులు మట్టి పట్టుకుని ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాడ వాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మంగళవారం దోమ, ఐనాపూర్, పాలెపల్లి, దిర్సంపల్లి, కిష్టాపూర్, భోంపల్లి, గూడూరు, శివారెడ్డిపల్లి, దోర్నాలపల్లి, మోత్కూర్, మల్లేపల్లి, దాదాపూర్, కొత్తప ల్లి, రాకొండ, ఊటుపల్లి, కొండాయపల్లి, లింగన్‌పల్లి, దిర్సంపల్లి తండా, ఆయా గ్రామంలో సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. దోమ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తం, మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీపీ అనసూయ, మండల వనరుల కేంద్రంలో ఎంపీడీఓ జయ రామ్, మహిళా సమైఖ్య భవనంలో మహిళా అధ్యక్షురాలు జ్యోతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవి గౌడ్, దోమ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.రాజిరెడ్డి, గ్రంథాలయ భవనంలో సిబ్బంది రమేష్, భారతీయ స్టేట్ బ్యాంక్ ముందు ఫీల్డ్ అధికారి దిలీప్, వ్యవ సాయ కార్యాలయంలో ఎవో ప్రభాకర్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయా కార్యాల యాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పథకాలను ఎరుగురవేశారు. దోమ గ్రామ పంచాయతీలో పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజి రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, మండల సర్పం చుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి, తహసీల్దార్ పురుషోత్తం, ఉప తహసీల్దార్ విజయెం దర్, రైతు సమన్వయ సమతి కో అడినేటర్ లక్ష్మయ్య, ఎంపీటీసీ అనిత యాదయ్య గౌడ్, ఆర్ఐ లింగం, ఏవో ప్రభాకర్ రావు, ఎంసీడీఓ జయరామ్, ఏఈఓ కావ్య, ఉపసర్పంచ్ గోపాల్ గౌడ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులున్నారు.



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దిర్సంపల్లిలో ఖాజమ్మభీ మృతిచెందింది. విషయం తెలుసుకొన్న డీసీసీబీ చైర్మెన్ మనోహర్ రెడ్డి, తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ గౌడ్, కింగ్స్ అఖిల్, రామచంద్ర రెడ్డి, అజహర్, భిక్కు, యాకుబ్ అలీ, గోరె బాబా, సలీం, హన్మయ నాయక్ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి నివాసంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్‌లోని ఎంపీ రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షులు నందారం ప్రశాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, పట్టణాధ్యక్షులు నయీం, వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి రాము, ఆసిఫ్ ఖాన్, సోమశేఖర్, అశ్వక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



- ఘనంగా విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దేముల్

విష్ణు అన్న యువసేన ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశా రు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేం ద్రంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, తండ్రి విఠల్ రెడ్డి జన్మదినం పురస్కరించు కొని విష్ణు అన్న యువసేన ఆధ్వర్యంలో యువసేన యువ నేతలు సిహె చ్ శేఖర్, అశోక్ గౌడ్ , జక్కుల రాము, కిరణ్, ప్రేమ్, నరేష్, నర్సింలు. శివ, బిచ్చప్ప రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రమోద్. ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్‌లోని పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయ ఆవరణలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి తదితర డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే గౌరవ వందనం చేశారు. అనంతరం కార్పొరేటర్ వార్డు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. డివిజన్ అధ్యక్షులు వీరేశంగౌడ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుద్ యాదవ్ గార్లతో కలిసి ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపిం చారు. అనంతరం సుదర్శన్‌నగర్ కాలనీ, నెహ్రూనగర్ కాలనీ, గోపినగర్ కాలనీ, గోపినగర్ గణేష్ కట్ట, జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్, ప్రశాంతినగర్ కాలనీ, ఆదర్శన గర్, హుడా ట్రేడ్ సెంటర్, లింగంపల్లి విలేజ్, లింగంపల్లి విలేజ్ జెండా యందు, టీం అబోడ్ అపార్ట్మెంట్, మైత్రి హై స్కూల్, శారద హై స్కూల్, జై హనుమాన్ ఆటో స్టాండ్ రైల్వే అండర్ బ్రిడ్జి యందు, అంబేద్కర్ చౌక్ ఆర్జికే, ఆర్జికే ఆటో స్టాండ్, ఆర్జికే బ్లాక్ నం. 24 యందు, సురభి కాలనీ, ఎంపీ పీఎస్ సురభి కాలనీ, సందయనగర్, ఆరంభ టౌన్షిప్, బీరప్ప టెం పుల్ పాపిరెడ్డి కాలనీ, చిట్టెమ్మ బస్తి పాపిరెడ్డి కాలనీ, బాపునగర్, హనుమాన్ యూత్ బాపునగర్, గచ్చిబౌలి స్ట్రీట్ నం.1, స్ట్రీట్ నం 2, చిన్న అంజయ్య నగర్, ఆయా కాలనీలలో స్థానిక నాయకులతో వివిధ కాలనీలలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లు కలిసి తిరంగ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు.

'మా సమస్యలు పరిష్కరించాలి'



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

మా సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డీఓ కార్యాల యం ఎదుట రెండవ ఏఎన్‌ఎంలు సమ్మె చేపట్టారు. అక్కడే జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా లలిత, నాయకులు పాపమా, మాణిక్యమ్మలు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏఎన్‌ఎంలను ఇతర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సుహాసిని, పాప మ్, భాగ్యలక్ష్మి, స్రవంతి, నిహారిక, సంతోష, రోజా, సువర్ణ, స్వరూప, జయ, షీలా, సుకన్య, మంజుల, శోభ, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎల్‌ఈడి టీవీ బహుకరించిన ఎలుగని ప్రభాకర్ గౌడ్

- అభినందించిన సుల్తాన్‌పల్లి సర్పంచ్ ఇస్తారి



నవతెలంగాణ-శంషాబాద్

77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సుల్తాన్‌పల్లి గ్రామా పంచాయతీలో మంగళవారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ దండు ఇస్తారి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ ప్రాథమి క పాఠశాలకు బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకులు ఎలుగని ప్రభాకర్‌గౌడ్ రూ.20 వేల ఎల్‌ఈడి టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ఇసారితో పాటు పలువురు నాయకులు ప్రభాకర్‌ను అభినందించారు. యువకులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలకు తమ చేయూత అందించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ప్రభాకర్‌గౌడ్‌ను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వై. సంగీత సిద్దేశ్వర్, ఉప సర్పంచ్ స్పందనగౌడ్, వార్డ్ సభ్యులు శ్రీశైలం, అరుంధ, సత్యమ్మ, కృష్ణ, వీరచారి, నాయకులు జి. మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

















నవతెలంగాణ-చౌడాపూర్

చౌడాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో తహసీల్దార్ కార్యాలయంలో, 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్ : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం సంఘం కాలన్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు..

నవాబుపేట్ : నవాబుపేజ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 77వ స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

స్వయం ఉపాధితో యువత ముందుకు వెళ్లాలి

- వికారాబాద్ ఎస్‌హెచ్‌ఓ టంగుటూరి శ్రీను



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

స్వయం ఉపాధితో యువత ముందుకు వెళ్లాలని వికారాబాద్ ఎస్ హెచ్ ఓ టంగుటూరి శ్రీను సూచించారు. వికారాబాద్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ దగ్గరలో ఉన్న ఓం సాయి ఇంటర్నెట్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌హెచ్‌ఓ హాజరై మాట్లాడారు.. కుల, మతాలకతీతంగా యువత దేశభక్తిని కలిగి ఉండాలని అన్నారు. దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లడంలో యువత ముందుండాలని ఆయన సూచించారు. యువత మంచి మార్గంలో నడుస్తూ ఆదర్శమైన జీవితం గడపాలని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమపై ఉన్న బాధ్యతను గుర్తించి తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నిరాశపరచకుండా పట్టుదలతో క్రమశిక్షణతో కష్టపడి లక్ష్యం సాధించే దిశగా ముందుకెళ్లాలని సూచించారు. యువకులు ఎస్‌హెచ్‌ఓ టంగుటూరిత శ్రీనును శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజు, బి.నర్సింలు, ఆర్.అశోక్, సమీర్, ఆర్. అరవింద్, రిపోర్టర్లు చుక్కయ్య, అశోక్, శ్రీకాంత్, ప్రమోద్ పాల్గొన్నారు.

'స్వేచ్ఛను నియంత్రించుకోవడమే నేటి స్వాతంత్ర్య లక్ష్యం'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మనం సాధించుకున్న స్వేచ్ఛ ఇతరులకు హక్కులకు భంగం కలగకుండా నియంత్రించుకోవడమే నేటి స్వాతంత్ర్య దినోత్సవ లక్ష్యం కావాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవా ల్లో భాగంగా కూకట్‌పల్లిలో పేద విద్యార్థులు, మురుగువాడల్లో నివశించే విద్యార్థులకు చదువుతో పాటు, సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్న డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై భారతజాతీయ జెండాను ఎగురవేశారు. సొసైటీ కార్యదర్శి, నిర్వాహకులు, అడ్వకేట్ అరుణ చావా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.ఆర్.కళ్యాణ్, మహేశ్వర్‌రెడ్డి, డా.రామ్‌ప్రసాద్ నలసాని, అశ్వినీ, తేజశ్వనీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వాక్యాలను ఖండిస్తున్నాం

- వికారాబాద్ జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

పోలీసులపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వాక్యాలను ఖండిస్తున్నామని వికారాబాద్ జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "100 రోజులలో మా ప్రభుత్వం వస్తుంది, పోలీసుల గుడ్డలు ఊడదీసి కొడతా! రెడ్ డైరీ లో పోలీసుల పేర్లు రాసి పెట్టుకున్నా" అని అనడం చాలా బాధాకరం అన్నారు. ఎవరైనా సరే పోలీస్ డిపార్ట్మెంట్ పైన ఈ విధంగా మాట్లాడితే ఉపేక్షించేది లేదన్నారు. ఎంతో భాద్యతాయుతంగా శాంతి భద్రతల విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారుల పట్ల రేవంత్‌రెడ్డి ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యల వలన పోలీసుల ఆత్మాభిమానాన్ని దెబ్బ తీస్తూ పోలీసుల సహనాన్ని పరీక్షించకూడదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొండాపూర్ డివిజన్‌లో వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో బస్తిల్లోని శ్రీరామ్‌నగర్ కాలనీ, కొత్తగూడ, సఫారీనగర్, శ్రీనివాస్‌కాలనీ, రాజా రాజేశ్వరి కాలనీ, మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ ఏ బ్లాకు, ప్రేమ్ నగర్ బీ బ్లాకు, అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, బంజారా నగర్, న్యూ పీజేఆర్ నగర్, ఓల్డ్ పీజేఆర్ నగర్, మస్తాన్ నగర్ లలో ప్రజలతో, స్థానిక నాయకులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ జాతీయ తీవర్ణ పతాకాన్ని ఎగురావేసి, గౌరవ వందనం గావించారు.

నవతెలంగాణ

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు అందజేత



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి మండల పరిధిలోని రాయదుర్గంలో గల నాగార్జున హై స్కూల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. కరస్పాండెంట్ భరత్ కుమార్, ప్రిన్సిపాల్ సుందరిల సమక్షంలో 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హరిత, హర్షిని, శ్రీజ, కావ్యలకు, బంగారు పతకాలు, ఇతర విద్యార్థులకు వెండి పతకాలు అందజేశారు. విద్యార్థులు దేశభక్తి పాటలకు చక్కటి నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

మియాపూర్ డివిజన్‌లో..



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మియాపూర్ 108 డివిజన్‌లో మియాపూర్ డివిజన్ ఏ బ్లాక్ అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ షరీఫ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. టీపీసీసీ ప్రతినిధి ఎస్.సత్యనారాయణరావు ముఖ్య అధిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నడిమింటి కృష్ణ, మహ్మద్ ఆసిఫ్ పటేల్, ఎన్ఎస్‌యూఐ రంగారెడ్డి జిల్లా సభ్యులు సమీర్ షరీఫ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మిని ప్రియదర్శిని, మీడియా కో-ఆర్డినేటర్ అఫ్రోజ్ ఆలం ఖాన్, తౌసిఫ్, అజీమ్, మోసీన్, షారుక్, తదితరులు పాల్గొన్నారు.

రామోస్ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

చందానగర్ డివిజన్ పరిధిలో గల పీజేఆర్ స్టేడియం దగ్గర రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్, స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ చైర్మన్ తౌట్ రెడ్డి సంతోష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ కొమ్ముల శ్యాము, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ బేగరి చెన్నయ్య, బేకరీ ఆనంద్, కొమ్ముల ఎల్లయ్య, అబ్బురబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

భారత స్వాతంత్ర్య స్ఫూర్తికి చిహ్నం 'హర్ ఘర్ తిరంగా'

- బీజేపీ నేత గజ్జల యోగానంద్
- అజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

భారత స్వాతంత్ర్య స్ఫూర్తికి చిహ్నం 'హర్ ఘర్ తిరంగా' అని బీజేపీ నేత గజ్జల యోగానంద్ అన్నారు. అజాది కా అమృత్ మ హెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. అ లాగే పలు చోట్ల జాతీయ జెండా ను ఆయన ఆవిష్కరించారు. లింగంపల్లి డివిజన్, వివేకానంద నగర్, అల్విన్ కాలనీ, మియాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్ లలో పలు చోట్ల ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలు, జెండా ఆవిష్కరణ కార్యమాలల్లో యోగానంద్ పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ సేవలకు ప్రశంసలు

















నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారుల కు అవార్డులు అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత సముదాయం ఆవర ణలో 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షు లు బి.వినోద్ కుమార్ ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, గిరిజన అభివృ ద్ధి జిల్లా అధికారి ఆర్ కోటాజి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికా రి ఎన్ మల్లేశం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మోజస్, జిల్లా ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి పాల్వా న్ కుమార్, జిల్లా విద్యాధికారిని జి రేణుకా దేవి, జిల్లా ఖజానాధికారి దశరథ్, డీఆర్డీఏ పీడీ ఎంఏ కృష్ణన్, వికారాబాద్ మండల అభివృద్ధి అధికారి సత్తయ్య, కలెక్టర్ సిసి దీపక్, వికారాబాద్ ఎంపీఓ నాగరాజు, వికారాబాద్ ఎస్‌డబ్ల్యూఓ ఉమాపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగఫలం మన స్వాతంత్రం



- బీజేపీ నేత రవికుమార్ యాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం లింగంపల్లి డివిజన్, కూకట్ పల్లి, వివేకానంద నగర్, దీనబంధు చౌరస్తా, ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్, మియాపూర్, మాదాపూర్, కొండాపూర్ పలు డివిజన్‌లలో ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రధాన కూడళ్లలో ఘనంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మక్త మహబూబ్‌పేటలో...

మియాపూర్ డివిజన్ పరిధిలో గల మక్త మహబూబ్‌పెట్‌లో బీజేపీ నేత గణేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ప్రజలు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్‌లో ఘనంగా వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ప్రెసిడెంట్ చెన్నం రాజు, వార్డ్ మెంబర్లు రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, ఏరియా కమిటీ సభ్యులు ఆకుల యాదగిరి, నాయకులు మార్మూల రాజేందర్, వెంకటేష్ ముదిరాజ్, నారాయణ, రమేష్ గౌడ్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 77వ దినోత్సవ స్వతంత్ర వేడుకలు







నవతెలంగాణ-మియాపూర్

ఘనంగా 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అమరవీరుల త్యాగ ఫలితాలను స్మరించుకున్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది జాతీయ ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చారని వారందరినీ స్మరించుకోవడం ద్వారా మనం వారికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు.

మియాపూర్ డివిజన్ :

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీ, ఎంఏనగర్, నడిగడ్డతాండ, లక్ష్మీనగర్, తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

మాదాపూర్ డివిజన్ :

మాదాపూర్ డివిజన్ పరిధిలోని సిఆర్ ఫౌండేషన్‌లో సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని ఏలుతున్న పాలకులు ప్రజల మధ్యల కుల, మత, వర్గ, ప్రాంతాలుగా విడగొడుతున్నారని మండిపడ్డారు. దీన్ని యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

సీపీఐ ఆధ్వర్యంలో మాదాపూర్ డివిజన్ పరిధిలో ఆ పార్టీ ఆఫీస్ ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ జిల్లా నాయకులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన నాయకులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణ, చందుయాదవ్, కాసిం, వెంకటస్వామి, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో..

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ జేమ్స్‌బాబు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట యోధులకు నివాళులు అర్పించాలని ఆయన తెలిపారు. సైబర్ కమిషనర్ పరిధిలోని శాంతి పరిరక్షణ కోసం పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ



స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయులందరికీ నివాళులు అర్పించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.





ఉత్తమ ఎంపీడీఓగా సత్తయ్య



నవతెలంగాణ-వికారాబాద్ పతినిధి

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఎంపీడీఓగా ఎంపీడీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మలుగ సత్తయ్య కురుమ అవార్డు అందుకున్నారు. వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సత్తయ్యకు అవార్డును అందజేశారు.

జాతి సమైక్యతను దేశ గౌరవాన్ని చాటిన శారద విద్యానికేతన్ విద్యార్థులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శారద విద్యానికేతన్ విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో, స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో తమ కలల ద్వారా, భిన్నత్వంలో ఏకత్వం అంటూ భారతదేశ ఖ్యాతిని, ఔన్నత్యాన్ని చాట్ చెప్పారు. జాతీయ పతకంలోని మూడు రంగులతో చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ పూర్ణిమ భరత్ కుమార్, ప్రిన్సిపాల్ నీరజ, ఆశ్రిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి అన్నా రు. పట్టణంలోని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సుధాకర్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యానారాయణ, కిసాన్‌నాయక్, అనంత్‌రెడ్డి ఎంపీపీ చంద్రకళ, కమల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, మురళి, వేణుగోపాల్ రెడ్డి, రెడ్యానాయక్, నాయకులు విజయ్ భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వహీద్, నర్సింగ్ నాయక్, కిష్టారెడ్డి, శ్రీనివాస్‌ముదిరాజ్, నర్సింలు, పెండ్యాల అనంతయ్య, దుద్యాల లక్ష్మణ్, యాదగిరి, రంగరాజ్, హన్మంత్, జంగయ్య రజినీకాంత్, సంతోష్, విజయ్‌కుమార్, బుచ్చయ్య, పాల్గొన్నారు.

'స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు చేరాయి'

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

తెలంగాణలో స్వాతంత్ర్య ఫలాలను సామాన్యులకు చేరాయని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం, బీఆర్ఎస్ కార్యాలయం, మున్సిపాలిటీలోని గాంధీ పార్కులో ఆయన జాతీయ జెండాలు ఎగురవేశారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన వేడుకలకు హాజరై ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, జిల్లా ఎమ్మెల్యేలు, తదితరులు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లారు. ఎమ్మెల్యే ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్స్ ఎల్.పుష్పలతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ముద్ద దీప భక్తవత్సలం, పట్టణ ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మహనీయుల అడుగుజాడలలో నడుద్దాం

- మారబోయిన రఘునాథ్ యాదవ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పలు డివిజన్‌లల్లో 77వ స్వాతంత్ర్యం దినోత్సవం వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హాఫీజ్ పేట, మియాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ లలో ప్రధాన చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను కాంగ్రెస్ నేత మారబోయిన రఘునాథ్ యాదవ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు గౌడ్, అమీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆజాం, సాయిలు, జీవన్, గాల్‌రెడ్డి, డాక్టర్ రాజబాబు, లక్ష్మీబాయి, సాంబయ్య, సుందర్, నరేష్, బాబ బాయ్, ఆఫ్రోజ్, రాజలింగం, సిద్దు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



శిల్పారామంలో దేశభక్తి గీతాలు ఆలాపన

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మాదాపూర్‌లోని శిల్పారామంలో 77వ స్వతంత్ర దినోత్సవ సంబురాల సందర్భంగా మంగళవార దేశభక్తి గీతాలు, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఉమాశంకర్ శిష్య బృందంతో దేశభక్తి గీతాలు ఆలపించారు. బెంగళూరు నుంచి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య కళాకారులు నాట్య గురువులు శ్రీమతి శారద వెంకట్, మందస్మిత, ద్యుతి అశ్విన్, సిద్ధి, వారి శిష్య



బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, దేశభక్తి గీతం, కాళీ కౌత్వం, వసంత జతిస్వరం, వర్ణం, అష్టపడి, దేవర్ణమా, అన్నమాచార్య కీర్తన, భజన్, తిల్లాన మొదలైన అంశాలను ప్రదర్శించారు.

భృంగి ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ పట్టణంలోని భృంగి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భృంగి విద్యాసంస్థల సెక్రటరీ ఎ. ప్రమిల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అన్నారు. పాఠశాలలో మంచి వాతావరణం ఉందని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ.ప్రణయ్, డైరెక్టర్ కుమారస్వామి, ప్రిన్సిపాల్ ఎన్.రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పరిగి మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జెండా ఎగర వేస్తున్న మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి



తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ భూనేటి



భారీ జెండాతో తిరంగా ర్యాలీ



స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



జెండా ఎగరవేస్తున్న జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి



తిరంగా ర్యాలీలో పాల్గొన్న పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్.



డ్వాక్రా మహిళలకు 2 కోట్ల 18 లక్షల చెక్కు పంపిణీ చేస్తున్న కొప్పుల మహేష్ రెడ్డి

మర్పల్లి మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



మండలానికి చెందిన సింగూరి సంగయ్య కరాటే శిక్షణలో జిల్లా ఉత్తమ మాస్టర్‌గా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో సంగయ్య మాస్టర్‌కు జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.



మండలం బిఎస్పీ కార్యాలయం ముందు



మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం జెండా కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది

సెలబ్రిటీ రిసార్ట్ స్వాతంత్రోత్సవ వేడుకలు



- జెండా ఆవిష్కరించిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ జీజే.రావు
- పాల్గొన్న ప్రజయ్ గ్రూప్ ఎండీ రోహిత్ రెడ్డి, ప్రముఖ సైకాలజిస్ట్ ఎం.శ్రీనివాసరావు

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

77వ స్వతంత్ర వేడుకలు సెలబ్రిటీ రిసార్ట్లో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ గా పదవీ విరమణ చేసిన జీజే రావు జెండావిష్కరణ చేసి సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. భారత జాతీయ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామాన్ని నిరంతరం గుర్తు పెట్టుకోవాలని, ఆ ఫలితాలు ప్రజలం దరికీ చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర సంగ్రామంలో ఎంతోమంది అమరులయ్యారని, ఎన్నో రకాల కష్టనష్టాలను ఎదుర్కొని స్వాతంత్ర సమపార్జనకు కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. భారత స్వాతంత్రం సాధనలో అమరులైన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకోవడంతోపాటు దేశం కోసం కృషి చేసిన వారిలాగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా ప్రజయ్ రిసార్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది ఐక్యంగా కృషి చేయడం ద్వారా మాత్రమే తాము ఈ స్థాయిలో నిలబడుతున్నామని, వారి కృషి మరువలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు అందజేశారు. తమ సిబ్బంది కృషి, త్యాగనిరతి వల్లే తమ సంస్థ పైన నమ్మకం ఉంచి పెద్ద సంఖ్యలో తమ రిసార్ట్ కు వినియోగదారులు వస్తున్నారని వారందరినీ ఆనందంలో ముంచెత్తడం ద్వారా సిబ్బంది సంతృప్తి చెందుతున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. 75 రూమ్స్ తో పాటు 350 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 220 మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారని, తమ రిసార్ట్ లో కార్పొరేట్ ట్రైనింగ్, పెళ్లిళ్లు, బర్త్ డే పార్టీలు, ప్రీ వెడ్డింగ్ షఉట్ లు, సినిమా షఉటింగ్ తో పాటు, హోలీ దాండియా, నవరాత్రి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సిబ్బంది ట్రైనింగ్ లో పాల్గొన్న ప్రముఖ సైకాలజిస్ట్ మహీపతి శ్రీనివాసరావు అనేక అంశాలలో ప్రతిభ కనబరచాలంటే సిబ్బంది ఏ విధంగా పనిచేయాలో సూచనలు చేశారు. ఉద్యోగం చేయడం అంటే కేవలం ఉద్యోగంలా మాత్రమే కాకుండా ఇష్టంగా, సంతృప్తికరంగా మన సొంత పనుల మాదిగ పనిచేసినప్పుడే ఉద్యోగంలో విజయవంతం అవుతారని తద్వారా సొసైటీ అభివృద్ధిలో కూడా భాగమవుతారని తెలిపారు. వినియోగదారుడే మన ప్రథమ పౌరుడు అనే మాదిరిగా వినియోగదారుడి అవసరాలను పూర్తిస్థాయిలో గుర్తించి తదనుగుణంగా సేవలందించడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షించవచ్చని సూచించారు. వినియోగదారులు సంతృప్తి చెందితే తమతో పాటు బంధుమిత్రులు, స్నేహితులు వంటి వారితో పంచుకొని మన సేవలను గుర్తించుకొని తిరిగి మన రిసార్ట్ కి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సెలబ్రిటీ రిసార్ట్స్ జనరల్ మేనేజర్ హరి జోసెఫ్ మాట్లాడుతూ వినియోగదారుల సంతృప్తే తమ లక్ష్యంగా పనిచేస్తున్న క్రింది స్థాయి సిబ్బంది నుండి పై స్థాయి సిబ్బంది వరకు అందరినీ పేరుపేరునా అభినందిస్తున్నామని, అలాంటి కృషి చేస్తేనే వినియోగదారులు ఎక్కువ సంఖ్యలో తమను గుర్తిస్తారని ఆ రకంగా ప్రతి ఒక్కరూ వినియోగదారులకు సేవలు అందించడంలో సంతృప్తికరంగా ఓపికతో సేవలు అందించడం అనేది గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో షామీర్పేట తహసిల్దార్ సత్యనారాయణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బంది తోపాటు సెలబ్రిటీ రిసార్ట్స్ లో వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.





స్వరాజ్య సంబురం

- రంగారెడ్డి, వికారాబాద్ కలెక్టరేట్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రంగారెడ్డి, వికారాబాద్ కలెక్టరేట్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డిలో మంత్రి సబితాంద్రారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. వికారాబాద్‌లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ జెండా ఎగురవేశారు. ఆయా వేడుకల్లో జిల్లాల కలెక్టర్లు హరీశ్, నారాయణరెడ్డితోపాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

























